


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**ఆధునిక సాగుతోనే ఆదాయం: అయ్యన్న**

7

## ఆర్థిక ప్రగతి సూచికలు రహదార్లు



విజన్‌ను దానం చేయగల సమర్థుడు చంద్రబాబు అమెరికా రోడ్లకు సమానంగా ఏపీ రోడ్లు వస్తాయి ఏపీ రోడ్లకు సంబంధించి నాదగ్గర పెద్ద లిస్ట్ ఉంది రోడ్డు ప్రమాదాలను మరింతగా నియంత్రించాలి అందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా జాతీయ రహదారులు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ

- వివరాలు 3 లో..


## ఏపీ అభివృద్ధికి కూటమి దిక్సూచి

- చంద్రబాబు సారధ్యానికి తిరుగులేదు
- రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహకారం మరువలేనిదే
- పదేళ్లుగా గడ్కరీని చూసి ప్రభావితమయ్యా..
- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు
- అడిగిందే తడవుగా ప్రాజెక్టులు: గడ్కరీని పెమ్మసాని థాంక్స్
- జాతీయ రహదారులంటేనే గడ్కరీ: శ్రీనివాస వర్మ

4

## ఒక పొద్దు సంక్షేమం!

# ఒక పొద్దు అభివృద్ధి!!



- సంపద సృష్టికి దారులు రహదారులే
- గడ్కరీ అంటే పట్టుదల, కృషి, వేగం, అంకితభావం
- గడ్కరీ... ఏపీని సొంత రాష్ట్రంగా భావించాలి..
- నేషనల్ హైవే ప్రాజెక్టులకు భూసేకరణలో సహకరిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- సీఎం కోరగానే రూ.26 వేల కోట్ల ప్రాజెక్టులకు గడ్కరీ గ్రీన్ సిగ్నల్
- ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మరో రూ.లక్ష కోట్ల ప్రాజెక్టులకు ప్రామిస్
- రూ.2852 కోట్ల విలువైన ఎన్‌హెచ్ ప్రాజెక్టులు జాతికి అంకితం
- రూ.2381 కోట్ల విలువైన ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

2

*మంగళగిరి (చైతన్య రథం): సంపద సృష్టికి దారులు రహదారులేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణానికి దేశంతోపాటు.. ఏపీ సైతం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. శనివారం కేంద్ర రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రాష్ట్రంలో మొత్తంగా రూ.5233 కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ.. రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉదయం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు వేశాం. సాయంత్రం సంపద సృష్టికి మార్గమైన రహదారుల శంకుస్థాపన వంటి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నా. అందుకే ఇది చరిత్రాత్మకమైన రోజు అని సీఎం అభివర్ణించారు.*

# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్!

"అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నంపెట్టే రైతుల మధ్య ప్రారంభించడం నాకెంతో ఆనందాన్ని ఇస్తోంది. రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనావంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస సైకో పాలనతో అందర్నీ ఇబ్బందిపెట్టి వారు ఆనందపడ్డారు.ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది'

- సీఎం చంద్రబాబు నాయుడు



- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యంగా ప్రకటన
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్-1 పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ ఆరంభం

5

## ఈవెంకు ఏపీ ప్రోత్సాహం

- పర్యాటక, ఆతిథ్యరంగాల్లో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌దే కీలకపాత్ర
- ఉదయ్‌పూర్‌లోని 'ఇమాజిన్-2025'లో మంత్రి దుర్గేష్ వెల్లడి



- వివరాలు 7 లో..

## మెరుగ్గా ఏపీ ఆర్థిక వ్యవస్థ



- సీఎం చంద్రబాబు పాలనా సమర్థతకు మచ్చుతునక
- ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం వెల్లడి

- వివరాలు 10 లో..

చైతన్యరథం

# ఒక పొద్దు సంక్షేమం!

# ఒక పొద్దు అభివృద్ధి!!

- సంపద సృష్టికి దారులు రహదారులే
- గడ్కరీ అంటే పట్టుదల, కృషి, వేగం, అంకితభావం
- గడ్కరీ... ఏపీనీ సొంత రాష్ట్రంగా భావించాలి..
- నేషనల్ హైవే ప్రాజెక్టులకు భూసేకరణలో సహకరిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- సీఎం కోరగానే రూ.26 వేల కోట్ల ప్రాజెక్టులకు గడ్కరీ గ్రీన్ సిగ్నల్
- ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మరో రూ.లక్ష కోట్ల ప్రాజెక్టులకు ప్రామిస్
- రూ.2852 కోట్ల విలువైన ఎన్‌హెచ్ ప్రాజెక్టులు జాతికి అంకితం
- రూ.2381 కోట్ల విలువైన ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు




మంగళగిరి (చైతన్య రథం): సంపద సృష్టికి దారులు రహదారులేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణానికి దేశంతోపాటు.. ఏపీ సైతం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. శనివారం కేంద్ర రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రాష్ట్రంలో మొత్తంగా రూ.5233 కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ.. రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..



ఉదయం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు వేశాం. సాయంత్రం సంపద సృష్టికి మార్గమైన రహదారుల శంకుస్థాపన వంటి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నా. అందుకే ఇది చరిత్రాత్మకమైన రోజు అని సీఎం అభివర్ణించారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో మరో రూ.26 వేలకోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ ముందుంచారు. దీనిపై వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి.. వేదిక మీదనుంచి ఆ ప్రాజెక్టులకు అంగీకారం తెలిపారు. ఇంతే కాకుండా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగా మరో రూ.లక్ష కోట్ల మేర ప్రాజెక్టులను ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నామని గడ్కరీ ప్రకటించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి గడ్కరీ చేసిన సేవలను గుర్తు చేశారు. రాష్ట్రానికి మరింత సాయం అందించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గడ్కరీ కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే పోలవరానికి ఆక్సిజన్ ఇచ్చారు. ఓ రూపం కల్పించారు. గడ్కరీ అంటే పట్టుదల, కృషి, వేగం, అంకిత భావం. గడ్కరీ మాటల్లో చేతల్లో అభివృద్ధి కన్పిస్తుంది. అభివృద్ధిని కోరుకునే వారు గడ్కరీ మాటలను సంగీతాన్ని ఆస్వాదించినట్టు ఆస్వాదిస్తారు. సహజంగా ఏ మంత్రి అయినా తన శాఖ గురించే ఆలోచిస్తారు. కానీ గడ్కరీ ఆలోచన విధానం అందరికీ భిన్నంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

గడ్కరీ రోడ్ల గురించే కాకుండా.. రోడ్లమీద జరిగే ప్రమాదాల నివారణ గురించీ ఆలోచన చేశారన్నారు. పొలూష్యన్ ఫ్రీగా ఉండాలనే ఆలోచనతో ఉన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్స్.. గ్రీన్ హైడ్రోజన్.. అది కూడా వ్యవసాయం ఉత్పత్తులనుంచే రావాలనే ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. నితిన్ గడ్కరీది రీసెర్చ్ మైండ్. ఎప్పుడూ ఏదో సాధించాలనే తపన ఆయనలో కన్పిస్తుంది. సాగరమాల.. భారతమాల వంటి ప్రాజెక్టులను రూపకల్పన చేశారు. గతంలో నెల్లూరునుంచి తిరుపతి పోవాలంటే పది గంటలు పట్టేది. గుంతలమయంగా ఉండేది. కానీ ఇప్పుడా సమస్య తప్పింది. ప్రపంచంలో రోడ్ల ఇన్ఫ్రాలో దేశాన్ని నెంబర్-1 చేసే సామర్థ్యం గడ్కరీకే ఉంది. గత ఐదేళ్లల్లో ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని రోడ్లు శిధిలావస్థకు చేరాయి. కానీ జాతీయ రహదారులు మాత్రం బాగున్నాయి. 2014నాటికి ఏపీలో 4193 కిలోమీటర్లమేర జాతీయ రహదారులుండేవి. వాటిని 8745 కిలోమీటర్లకు చేర్చిన ఘనత గడ్కరీదే. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. సుమారు రూ.11 వేల కోట్ల విలువైన 760 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తిచేశాం. ఈ ఏడాదిలో రూ.15 వేల కోట్ల విలువైన వేయి కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## జాతీయ రహదారుల ప్రాజెక్టులకు పూర్తిగా సహకరిస్తాం

"జాతీయ రహదారుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి పూర్తిగా సహకరిస్తాం. నేషనల్ హైవేల నిర్మాణం కోసం భూసేకరణతో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తాం. ఎలాంటి సమస్యనైనా పరిష్కరిస్తాం. రవాణ ఖర్చులు తగ్గించేలా గడ్కరీ కూడా ఆలోచన చేస్తున్నారు. అన్ని రకాల రవాణా మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఏపీకి వేయి కిలో మీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రతి 50 కిలో మీటర్లకు ఓ పోర్టు ఉండాలి. ఇప్పటికే పోర్టులే కాకుండా.. త్వరలో ఇంకొన్ని పోర్టులు అందుబాటులోకి రాబోతున్నాయి. రాబోయే కాలంలో హబ్ అండ్ స్పోక్ పద్దతిన రాష్ట్రంలో 20 పోర్టులను అందుబాటులోకి తెస్తాం. అలాగే ఎయిర్ పోర్టులు కూడా పెద్ద ఎత్తున నిర్మించాలని ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతమున్నవి కాకుండా.. మరో 9 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నాం. ఇది జరిగితే.. ఏపీ లాజిస్టిక్ హబ్ గా ఉంటుంది. భారత తూర్పు తీరానికి గేట్ వేగా ఉంటుంది. 2014-19 మధ్య కాలంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ వరకు జలరవాణకు పైలెట్ ప్రాజెక్టుతో చేపట్టాలని భావించాం. అలాగే బకింగ్ హ్యాం కెనాల్ ద్వారా కాకినాడ నుంచి చెన్నైకు కూడా జలరవాణ ప్రాజెక్టు అమలుకు సిద్ధపడ్డాం. కానీ ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టులు పక్కన పెట్టేశారు. మళ్లీ ఆ ప్రాజెక్టులను చేపట్టాలి. డ్రై పోర్టులు కూడా నిర్మించాలనే యోచన చేస్తున్నాం. రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ లాజిస్టిక్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. దీనికి కేంద్రం సపోర్ట్ కావాలి" అని చంద్రబాబు కోరారు.

## గడ్కరీ స్ఫూర్తితో హైదరాబాద్ ఓఆర్ఆర్

గడ్కరీ మహారాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడే 1977-78 కాలంలో ముంబైనుంచి పుణే వరకు పీపీపీ పద్ధతిన రహదారి నిర్మించారు. ఆ స్ఫూర్తితోనే నేను కూడా హైదరాబాదులోని ఓఆర్ఆర్‌ను పీపీపీ పద్ధతిన నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 163 కిలోమీటర్లతో హైదరాబాద్ ఓఆర్ఆర్ నిర్మాణానికి నాడు రూపకల్పన చేశాం. ఇప్పుడు అమరావతికి 189 కిలోమీటర్లమేర ఓఆర్ఆర్ అడిగాం. దానికి అంగీకరించారు. ఏడు జాతీయ రహదారులను ఔటర్ రింగ్ రోడ్ అనుసంధానిస్తోంది. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్ల నిర్మాణం చేపడుతున్నాం. దీనికి కేంద్రం సహకరిస్తుంది అని చంద్రబాబు వెల్లడించారు.

గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ గురించి గడ్కరీ చెప్పారు. ప్రతి ఇంటిపైనా విద్యుదుత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాం. పీఎం సూర్యఘర్, కుసుం పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర జయప్రదం కావాలంటే.. రోడ్లు.. పోర్టులు.. ఎయిర్ పోర్టులు.. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్, రైల్వేల మీద శ్రద్ధపెట్టాలి. దక్షిణాదిలో అమరావతి-చెన్నై-బెంగళూరును కవర్ చేస్తూ బుల్లెట్ రైలు వేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఇది దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది. ఐదు కోట్ల మందిని కవర్ చేస్తుంది. ఇలాంటి ఫ్యూచరిస్టిక్ ప్రాజెక్టుల గురించి ఆలోచన చేయాలి. జాతీయ రహదారులకు రెండు వైపులా గ్రీనరీ పెంచేందుకు అవసరమైన నిధులివ్వాలి" అని చంద్రబాబు కోరారు.

## మహారాష్ట్రతోపాటు ఏపీని మీ సొంత రాష్ట్రంగా భావించండి

"కేంద్ర మంత్రి గడ్కరి మహారాష్ట్రతోపాటు ఏపీని సొంత రాష్ట్రంగా భావించాలి. మహారాష్ట్రకంటే ఎక్కువగా ఏపీనుంచి సహకారం అందిస్తాం. సమర్ధవంతమైన నాయకత్వం... దూరదృష్టి కలిగిన నేతగా మాకు సేవలు అవసరం. ఎంపీలు అడిగిన ప్రాజెక్టులన్నీ ఇచ్చారు. గడ్కరీ ఆలోచనలు చూస్తే చాలా ఆనందంగా ఉంటుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సీఎం అడిగిన వెంటనే గడ్కరీ మంజూరు చేసిన ప్రాజెక్టులివే..

| | | |
|---|---|---|
| హైదరాబాద్ -విజయవాడ ఆరు లేన్ల రోడ్డు | - | రూ.6700 కోట్లు |
| విజయవాడ -మచిలీపట్నం ఆరు లేన్ల రోడ్డు | - | రూ.2600 కోట్లు |
| వినుకొండ -గుంటూరు నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.2605 కోట్లు |
| గుంటూరు -నిజాంపట్నం నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.2000 కోట్లు |
| బుగ్గకయిప -గిద్దలూరు నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.4,200 కోట్లు |
| ఆకివీడు -దిగమర్రు నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.2500 కోట్లు |
| పెడన -లక్ష్మీపురం నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.4,200 కోట్లు |
| ముద్దనూరు -కడప నాలుగు లేన్ల రోడ్డు | - | రూ.1182 కోట్లు |

హైదరాబాద్ -విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేశారు.

చైతన్యరథం

# ఆర్థిక ప్రగతి సూచికలు రహదార్లు

- విజన్‌ను దానం చేయగల సమర్థుడు చంద్రబాబు
- అమెరికా రోడ్లకు సమానంగా ఏపీ రోడ్లు వస్తాయి
- ఏపీ రోడ్లకు సంబంధించి నాదగ్గర పెద్ద లిస్టే ఉంది
- రోడ్డు ప్రమాదాలను మరింతగా నియంత్రించాలి
- అందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా
- జాతీయ రహదారులు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ




మంగళగిరి (చైతన్య రథం): ఏ దేశానికైనా ఆర్థిక ప్రగతి సాధనకు రహదారులే కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జాతీయ రహదారుల ప్రారంభం, శంఖుస్థాపనల్లో భాగంగా మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి గడ్కరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 'సభకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు' అని అచ్చ తెలుగులో సంభోదించి ఆశ్చర్యపర్చిన గడ్కరీ.. దేశ ప్రగతిలో రహదారుల పాత్రపై ఉపన్యసించారు. రహదారుల కారణంగానే అమెరికా సంపన్నవంతమైన దేశంగా నిలిచిందన్న జాన్‌ఎఫ్ కెన్నడీ మాటలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. చంద్రబాబు తాను సీఎంగా దేశానికి విజన్ ఇచ్చారని అంటూ.. 'కన్నును దానం చేయొచ్చు. చూపును దానం చేయలేం. అందుకు భవిష్యత్‌పై స్పష్టమైన అవగాహన ఉండాలి' అని వ్యాఖ్యానించారు. జ్ఞానాన్ని సంపదగా మార్చేదే విజన్ అని అభివర్ణించారు. చంద్రబాబు అభివృద్ధి దృక్పథాన్ని అభినందిచకుండా ఉండలేమన్నారు. కొత్త సాంకేతికత దేశ అభివృద్ధి స్వరూపాన్నే మార్చేస్తుందని గడ్కరీ వ్యాఖ్యానించారు.

తాను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు నావద్ద 9 లక్షల కోట్లు బడ్జెట్ ఉంటే.. 12 లక్షల కోట్లు పనులు చేశామని గడ్కరీ గుర్తు చేసుకున్నారు. పోర్టులున్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, బస్సు, రైలుకన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే.. చైనాలో 8 శాతం.. అమెరికాలో 12 శాతం ఉందని, మనం 9శాతం లాజిస్టిక్ కాస్టుకువస్తే ఉద్యోగాలు వస్తాయి, ఎగుమతులు పెరుగుతాయన్నారు. ఆరు నెలలకు ముందు జపాన్‌ను వెనెక్కినెట్టి మనం ఆ స్థానానికి ఎగబాకామని ఇది శుభసూచకమన్నారు. మన రైతులు కేవలం అన్నదాతే కాదు ఇంధన దాతలని, గతంలో ఇథనాల్‌ను దేశీయ ఇంధనంలోకి తేవడంవల్ల ఎంతో ఖర్చు తగ్గిందని, ఇదంతా రైతులువల్లే సాధ్యమైందన్నారు. 'నేను ఏది చెపుతానో అదే చేసి చూపిస్తా. అందులో సందేహం లేదని' గడ్కరీ స్పష్టం చేశారు. ఇథనాల్‌ను డీజిల్‌లోనే కాదు ఎయిర్ ఫ్యూయల్‌లో వినియోగించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. నేను ఎలక్ట్రిక్ కార్‌ను ప్రారంభించినప్పుడు పాత్రికేయులు కారు ఆగిపోతే ఏం చేస్తారు? అన్నారు. మరి ఇప్పుడు ఏకంగా ఎలక్ట్రిక్ బస్సులు కూడా వచ్చాయని గడ్కరీ పేర్కొన్నారు. బ్యాటరీల తయారీలలో నూతన మార్గాలు వచ్చాయి. అలాగే ఐదేళ్లలో భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీ ముందుకు వెళ్తోంది. ఏపిలో గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌వస్తే రైతులకు లక్షల్లో ఆదాయం చేకూరే అవకాశం ఉందన్నారు. దేశ ఆర్థిక వృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. విజయవాడ -మచిలీపట్నం, వినుకొండ- గుంటూరు, కోటప్పకొండ- గుంటూరు, ముదునూరు-కడప, హైదరాబాబ్ -విజయవాడ 6లేన్లు, హైదారాబాద్ నుండి విజయవాడకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తుంది. దానివల్ల ప్రయాణ సమయం 2 గంటలకు పైగా ఆదా అవుతుందని గడ్కరీ వివరించారు.

ఏపీలో లక్ష కోట్ల పనులు చేస్తాం. ఏపీ రోడ్లు అమెరికా రోడ్లతో సమానంగా తయారవుతాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు. నాగపూర్, జబల్‌పూర్ మధ్య పశుగ్రాసంను బిటమిన్‌గా మార్చి కిలోమీటర్ రోడ్డు వేశామన్నారు. ఆ రహదారి పెట్రోలియం ప్రొడెక్టుతో వేసిన రోడ్డుకంటే బెటర్ అని నిపుణులు తేల్చారని గుర్తు చేశారు. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు అప్పగించారన్నారు. నావద్ద ఏపీకి సంబంధించి అతి పెద్ద లిస్టు ఉందని, వెబ్‌సైట్లో వాటి వివరాలు (రోడ్లు ప్రాజెక్టు గురించి) ఉంచుతామన్నారు. రోడ్డు సేఫ్టీకి సంబంధించి శంకర్ మహదేవన్ గీతాన్ని విన్నామని, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఏపిలోనూ యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువగా నమోదవుతున్నాయని, ప్రతిజిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలవరానికి హెలికాప్టర్‌లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుంది అని గుర్తించామన్నారు. గోదావరి నుండి కావేరి వరకూ నీటిని ఉపయోగించుకోవచ్చని, ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది... నీటి వినియోగం సరిగా లేదని గడ్కరీ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భాగంగా 27 కొత్త ప్రాజెక్టులకు శంఖుస్థాపనతో పాటు, రెండు ప్రాజెక్టులను కేంద్రమంత్రి గడ్కరీ.. సీఎం, డిప్యూటీ సీఎంలతో కలిసి జాతికి అంకితం చేశారు.

# కీలక ప్రాజెక్టులు ఎన్డీయే చలవే

- 29 హైవే ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు మన అదృష్టం
- కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలను ఛేదిద్దాం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు



మంగళగిరి (చైతన్య రథం): ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజపేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి తెచ్చారని.. ఆయన వేసిన రోడ్లవల్లే దేశం ఎంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లును నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లులేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చివేతల ప్రభుత్వం, రోడ్లువేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు.

"కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టుగా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్‌తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి" అని పవన్ అన్నారు.

**ప్రతి హామీని నిలబెట్టుకున్న సీఎం గ్రేట్: సత్యకుమార్**

వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతీ హామీనీ అమలు చేస్తున్నారన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నాగరికతకు చిహ్నాలైన రహదారుల అభివృద్ధిపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధివల్ల రాష్ట్ర ముఖచిత్రం మారుతోందన్నారు. అభివృద్ధికి పెద్ద పీట వేసే నాయకుడు ఓవైపు ఉంటే..., రఫారఫా భాషతో విద్వేషాలు రెచ్చగొట్టే నాయకుడు మరోవైపు ఉన్నాడని ఎద్దేవా చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే నాయకత్వం ఓవైపుఉంటే, యువతను చెడగొట్టి మంత్రుల్ని హత్య చేయిస్తాం అనే నాయకత్వం మరోవైపు ఉండటాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించాలని సత్యకుమార్ పేర్కొన్నారు.



చైతన్యరథం

# ఏపీ అభివృద్ధికి కూటమి దిక్సూచి

- చంద్రబాబు సారధ్యానికి తిరుగులేదు
- రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహకారం మరువలేనిదే
- పదేళ్లుగా గడ్కరీని చూసి ప్రభావితమయ్యా..
- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు
- అడిగిందే తడవుగా ప్రాజెక్టులు: గడ్కరీని పెమ్మసాని థాంక్స్
- జాతీయ రహదారులంటేనే గడ్కరీ: శ్రీనివాస వర్మ




మంగళగిరి (చైతన్య రథం): ఏపీలో కూటమి విజయం సాధించడమే రాష్ట్రాభివృద్ధికి శుభసూచకమని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కూటమి గెలుపుతోనే రాష్ట్రానికి శుభఘడియలు వచ్చాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన హామీని నేడు కూటమి నెరవేర్చిందని, అదే రోజు రాష్ట్ర ప్రగతి సూచికలైన రహదార్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేయడం చారిత్రక దినమేనని అభివర్ణించారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌వల్ల అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నామన్నారు. “రోడ్ల బడ్జెట్ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లిన ఘనత గడ్కరీదే. ఆయన చొరవతోనే రోజుకు దేశవ్యాప్తంగా 30 కి.మీ హైవే నిర్మాణం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కుకు కేంద్రం అండగా నిలబడింది. విశాఖ రైల్వే జోన్‌కు అడుగులు వేగంగా పడుతున్నాయి. గతంలో చేయలేని అభివృద్ధిని ఇవాళ ఎలా చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్ర భవిష్యత్‌ను తొక్కుకుంటూ వెళ్లే నాయకులతో జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. మొక్కనాటి పెద్దదై ఫలాలు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి చెట్టును కసాయికి అప్పగిస్తే మొత్తం చెట్టునే తొలగిస్తాడు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. రోడ్ల అభివృద్ధిపై అనేక కార్యక్రమాలు ఆధారపడి ఉంటాయి. రాష్ట్రంలో 28 రోడ్ల ప్రాజెక్టులు తలపెట్టాం. అవన్నీ నిర్ణీత సమయంలో పూర్తవుతాయి. సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన పీ-4 కేవలం ఆంధ్రప్రదేశ్లోనే కాదు.. గడ్కరీ దగ్గర కూడా ఉంది. ఆయన పాజిటివ్, ప్రోయాక్టివ్, ప్రాక్టికల్, పీస్‌ఫుల్ (పీ-4) కేంద్ర మంత్రి. ఆయన వద్దకు వెళ్లినవారు నవ్వుకుంటూ బయటకు వస్తారు. పదేళ్లుగా నితిన్ గడ్కరీ పని చూసి చాలా ప్రభావితమయ్యా. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలుఉంటే ఇప్పుడు 162 అయ్యాయి” అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ‘గడ్కరీకి ధన్యవాదాలు చెబుతున్నా. రోజుకు 30నుండి 40 కిలోమీటర్లు మేర జాతీయ రహదారులు నిర్మిస్తున్నారు. వైట్ కాంక్రిట్, రీసైకిల్ ప్లాస్టిక్‌తో రోడ్లు నిర్మిస్తున్నారు. రాజకీయాల్లోకి వస్తున్న మాలాంటి వారికి గడ్కరీ ఆదర్శం. 140 మీటర్ల అవుటర్ రింగ్ రోడ్డుకు అనుమతి ఇచ్చినందుకు ఈ ప్రాంతం తరపున ధన్యవాదాలు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఉన్నప్పుడు 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డుకు శంఖుస్థాపన చేశారని, అలాగే 5000 ఎకరాలు సేకరణ చేసి అంతర్జాతీయ విమానాశ్రమం హైదరాబాద్‌లో నిర్మింపచేశారని, హైదరాబాద్‌లోని మెట్రో రైలుకు చంద్రబాబే శంఖుస్థాపన చేశారు’ అని పెమ్మసాని గుర్తు చేశారు. గత ఐదేళ్లూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన కొనసాగివుంటే అమరావతి ఎప్పుడో ఆవిష్కృతమై ఉండేదని పెమ్మసాని అన్నారు.

మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఏపీకి నేడు కీలకమైన రోజు. అటు రైతు ఖాతాలో సుఖీభవ సొమ్ములు పడ్డాయి. ఇటు రాష్ట్ర ఖాతాలో జాతీయ ప్రాజెక్టులూ పడ్డాయి అన్నారు. జాతీయ రహదారుల పేరుచెపితే గుర్తుకు వచ్చేది నితిన్ గడ్కరీ అంటూ.. ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టాక జాతీయ రహదారుల రూపురేఖలే మార్చేశారన్నారు. రహదారులు విషయంలో కేంద్రంలో గడ్కరీ, రాష్ట్రంలో చంద్రబాబు ఎంతో కృషిచేస్తున్నారన్నారు.









## ఇలాంటి క్షణాలు మధురం

### - మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాంశ్ చదువుతున్న పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్-టీచర్ సమావేశానికి హాజరయ్యారు. సతీమణి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఆయన ‘ఎక్స్’లో అభిమానులతో పంచుకున్నారు. ప్రజా జీవితంలో తీరికలేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి అని పేర్కొన్నారు. దేవాంశ్ నవ్వు చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్నిస్తాయని తెలిపారు. కుమారుడిని చూసి గర్వపడుతున్నట్లు మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## శ్రీవారి సేవలో నితిన్ గడ్కరీ

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు.






దర్శి మండలం వీరాయపాలెంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్!

- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యంగా ప్రకటన
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్-1 పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ ఆరంభం

దర్శి (చైతన్య రథం): రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతులమధ్య కూర్చుని కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి... కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంతమేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

## రైతుల కళ్లలో ఆనందం చూశా

"అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నంపెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకెంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస సైకో పాలనతో అందర్నీ ఇబ్బందిపెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోంది" అని సీఎం తెలిపారు.

## సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్

పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు సేవ

"తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని" సీఎం చంద్రబాబు అన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలో ఏపీ టాప్

"వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటుంబాలు రూ.259 కోట్లు అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని" సీఎం చంద్రబాబు తెలిపారు.

## కూటమిది రైతు ప్రభుత్వం

"పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం.

- (మిగతా వివరాలు 6లో)





# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్!

(5వ పేజీ తరువాయి)

మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.



## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాం

సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు.

## రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి

ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## రాజకీయ ముసుగులోని నేరస్తులతో జాగ్రత్త

రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటున్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు.

### జగన్‌నుచూసి బూతులు నేర్చుకోవాలా?

"రాజకీయ పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్‌ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్‌గా తయారు చేస్తానని" సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.









# ఆధునిక సాగుతోనే ఆదాయం

## రైతులకు సభాపతి అయ్యన్నపాత్రుడు పిలుపు

మాకవరపాలెం (చైతన్య రథం): కాలానుగుణంగా వస్తోన్న సాంకేతికతను సేద్యానికి అనుసంధానించి రైతాంగం ఆదాయం పెంచుకోవాలని రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. మాకవరపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధిదారులకు చెక్కులపంపిణీ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులపై చూపుతున్న కట్టుబాటును గుర్తుచేస్తూ, "ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా నిధులు జమయ్యేలా చర్యలు తీసుకున్నా"మని వెల్లడించారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రూ.13,000 కోట్లు రైతులకు చెల్లించని విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే మొత్తాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేశామని స్పష్టం చేశారు. తాజాగా కొనుగోలు చేసిన ధాన్యం చెల్లింపులు కూడా వెంటనే




రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షలమంది రైతులకు రూ.3,174 కోట్లు జమ కానుందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.831 కోట్లు మంజూరు చేస్తుందని వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2.31 లక్షలమంది రైతులకు రూ.161.70 కోట్లు మంజూరయ్యాయని తెలియజేశారు.

ఇది కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న రైతు సంక్షేమ చర్యలకు నిదర్శనంగా అయ్యన్నపాత్రుడు అభివర్ణించారు. "ఈ పథకం కింద ఒక్కో రైతుకు రూ.20,000 లబ్ధి కలుగుతుందని, ఇందులో రాష్ట్రప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం రూ.6,000 అందిస్తుంది. మూడు విడతలుగా నిధులు రైతుల ఖాతాల్లోకి జమవుతాయి" అని వివరించారు. కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, సర్పంచ్ అల్లంపల్లి శిరీష, నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు ఆర్‌వై పాత్రుడు, సర్పంచ్ అల్లు నాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'సూపర్ సిక్స్' మాటనిలబెట్టుకున్నాం



- 'అన్నదాతా సుఖీభవ' అమలులో మంత్రి నిమ్మల
- పాలకొల్లులో భారీ ట్రాక్టర్ ర్యాలీ

పాలకొల్లు (చైతన్య రథం): ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలో 'అన్నదాతా సుఖీభవ' పథకం అమలు చేసిన సీఎం చంద్రబాబుకు ధన్య వాదాలు తెలుపుతూ.. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రైతులతో కలిసి వందలాది ట్రాక్టర్లపై మంత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన స్వయంగా ట్రాక్టర్ నడిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజుతో కలిసి స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం పాలకొల్లు నియోజకవర్గం లోని రైతులకు రూ.9.85 కోట్ల విలువైన అన్నదాతా సుఖీభవ చెక్కులను రైతులకు అందజేశారు. అర్హులైన ప్రతిరైతుకు పథకం వర్తింపజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు.

### 13న అమరావతిలో బసవతారకం

## క్యాన్సర్ ఆస్పత్రికి భూమిపూజ

- కార్యక్రమానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు
- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించిన బాలకృష్ణ

అమరావతి (చైతన్య రథం): మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. అమరావతిలో ఈనెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్రణాళికను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్టు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. భారీఎత్తున పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు బాలకృష్ణ వెల్లడించారు.



# ఈఎంకు ఏపీ ప్రోత్సాహం

- పర్యాటక, ఆతిథ్యరంగాల్లో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌దే కీలకపాత్ర
- ఈవెంట్ మేనేజ్‌మెంట్ పురోగతికి ఏపీలో విస్తృత అవకాశాలు
- ఉదయ్‌పూర్‌లోని 'ఇమాజిన్ - 2025'లో మంత్రి దుర్గేష్ వెల్లడి
- స్వర్ణాంధ్ర టూరిజం విజన్ - 2029పై వివరణ
- ఏపీకి రావాలంటూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పిలుపు
- ఈవెంట్‌లో ఏపీటీడీసీ ఎగ్జిబిషన్ స్టాల్ ఏర్పాటు..




ఉదయ్‌పూర్ (చైతన్య రథం): పర్యాటక, ఆతిథ్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ఫెయిర్‌మౌంట్ ప్యాలెస్‌లో ఆగస్ట్ 1-3 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈవెంట్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వార్షికోత్సవానికి మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో పలువురు ఈవెంట్ మేనేజర్లతో చర్చించారు. స్వర్ణాంధ్ర టూరిజం విజన్ 2029ను, ఏపీలో పర్యాటక వృద్ధికిగల అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. సరికొత్త ఆలోచనలు, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాల ద్వారా పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ వివరించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని ఇన్వెస్టర్లకు చెబుతూ.. నూతన పర్యాటక పాలసీ విధివిధానాలు, రాష్ట్ర వనరులు, పర్యాటకాభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ భాగస్వామ్య ఆవశ్యకతను వివరించారు. ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెడితే భరోసా బాధ్యత తీసుకుంటామని ఇన్వెస్టర్లకు వివరించారు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నా ఈవెంట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమ భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి దుర్గేష్ అన్నారు.

పర్యాటకాభివృద్ధిలో ప్రకృతి సౌందర్యంతోపాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. మారుతున్న ప్రపంచంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కి ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఏపీ టూరిజం అథారిటీ 21 ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీలను 2 కేటగిరీల క్రింద ఎంప్యానెల్‌మెంట్ చేసిందన్నారు. కేటగిరి ఏలో మెగా, జిల్లాస్థాయి ఈవెంట్స్, కేటగిరి బీలో జిల్లా స్థాయి ఈవెంట్స్ ఉంటాయన్నారు. 110కి పైగా టూరిజం ఆపరేటర్లను ఎంప్యానెల్ చేసిన విషయం వెల్లడించారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో సమావేశాలు, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్, ఎగ్జిబిషన్స్ (ఎంఐసీఈ); వైజాగ్ బీచ్, కాకినాడ, అమరావతిలలో మ్యూజిక్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ ఈవెంట్స్; లేపాక్షి, తిరుపతి, అమరావతిలో పండుగలు, ఫెయిర్స్; విజయవాడ, తిరుపతిలో స్పోర్ట్స్ ఈవెంట్స్; కూచిపూడి గ్రామం, అమరావతి, వైజాగ్‌లో ఆర్ట్ అండ్ కల్చరల్ ఈవెంట్స్; దిండి, అరకు వ్యాలీ, హార్సిలీ హిల్స్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్స్; తిరుపతి, అమరావతిలో ఎడ్యుకేషనల్ ఈవెంట్స్ నిర్వహించి తద్వారా పర్యాటకులను ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. అంతేగాక పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లను వినియోగించుకుంటామన్నారు. అలాగే, ఈవెంట్ ఇండస్ట్రీ ఎకో సిస్టమ్ సృష్టికి బాటలు వేస్తున్నామన్నారు. గడిచిన 6 నెలల్లో ఏపీ ప్రభుత్వం 85కి పైగా ప్రఖ్యాత హోటళ్లు, ఎంఐసీఈలతో ఎంవోయూలు కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేగాక 10,655 కోట్ల పెట్టుబడులు రాబట్టామన్నారు. తద్వారా 8163 గదులు ఏర్పాటు అవుతాయని, 7 ఎంఐసీఈ కన్వెన్షన్ సెంటర్‌లు నెలకొల్పనున్నట్టు చెప్పారు. వీటిద్వారా రాబోయే నాలుగేళ్లలో 22325 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలగనుందన్నారు.

హోమ్ స్టేలు, క్యారవాన్ టూరిజం, క్యారవాన్ పార్కులు, హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు, టెంట్ సిటీలు, అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూజ్, సీప్లేన్, హెలి టూరిజం తదితర ప్రత్యేక అనుభవాలను పర్యాటకులకు కల్పించాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఆ దిశగా అడుగులు పడ్డాయని మంత్రి వివరించారు. ల్యాండ్ అలాట్ మెంట్ , ఎంప్లాయిమెంట్, బార్ లైసెన్స్ ఫీ, మైక్రో బ్రేవరీస్‌కు సడలింపు, క్యారవాన్, హోమ్‌స్టే తదితర పాలసీలను సమర్థవంతంగా రూపొందిస్తున్నామన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్లు ముందుకు రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు.

చైతన్యరథం

# పింగళి వెంకయ్యకు సీఎం ఘన నివాళి



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు.

ఈ మేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఆజన్మాంతం భరత మాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య. జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తివర్ణ పతాకాన్ని అందించిన ఆ మహనీయుని స్మృతికి ఘననివాళి అర్పిద్దాం' అని పేర్కొన్నారు.

### మంత్రి లోకేష్ నివాళి


స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'పింగళి వెంకయ్య తెలుగువారు కావ డం మనందరికీ గర్వకారణం. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. దేశానికి, రాష్ట్రానికి పింగళి వెంకయ్య నిరూపమాన సేవలు అందించారు. ఆయన జయంతి సందర్భంగా మహనీయుని స్మరించు కుందాం' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



తాడిపత్రి రాఘవాచార్యులు (బళ్ళారి రాఘవ) జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తోన్న సీఎం చంద్రబాబు నాయుడు

# అన్నదాతకు అండగా ఉంటాం

- గిరిజన, మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- సాలూరులో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన మంత్రి



సాలూరు/పార్వతీపురం (చైతన్య రథం): అన్నదాతకు కూటమిప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరు మెంటాడ వీధిలోని కోదండరామా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని నేడు తొలి విడత అమలు చేసినట్టు పేర్కొన్నారు. పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో 1,22,260 మంది రైతులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్క రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఏటా రూ.20 వేలు చొప్పున విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు చెప్పారు. ఒకటో తారీకునే వృద్ధులకు,దివ్యాంగులకు, ఒంటరి మహిళ లకు నూరుశాతం పింఛను అందిస్తున్నట్టు చెప్పారు. దేశంలో నెలకు రూ: 4వేలు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం కూటమి మాత్రమేనన్నారు.ప్రతీ కుటుంబానికి సీఎం చంద్రబాబు పెద్ద కొడుకుగా వారి అవసరాలు తీరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో సుమారు కోటి కుటుంబాలకు ఏటా మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం ఖచ్చితంగా అందాలని, రైతులకు చేయూత నివ్వడం భారం కాదని అది ప్రభుత్వ బాధ్య తని మంత్రి స్పష్టం చేశారు. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయానికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14వేలు కలిపి రూ.20 వేలు ఇవ్వనునట్టు మంత్రి వెల్లడిం చారు. మొదటి, రెండో విడతల్లో రూ.5 వేలుచొప్పున, మూడో విడత రూ.4వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి వివరించారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు నవధాన్యాల విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందని, రైతులు వాటిని వినియోగిం చడంవల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు. ప్రతీ పొలంలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నీటి సమస్యను అధిగమించవచ్చన్నారు. డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పాలకమండలి సభ్యులు, సాలూరు ఎమ్మార్వో నీలకంఠరావు, మండలాధికారి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఏం మాట్లాడతాడో ఆయనకే తెలీదు

- కేజీకి, టన్నుకీ తేడా తెలీని వ్యక్తి జగన్
- ఏపీ హోం మంత్రి అనిత ఎద్దేవా



గజపతినగరం(చైతన్య రథం): పొగాకు రైతుల దగ్గరికి వెళ్లిన జగన్‌రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడారని హోంమంత్రి అనిత ఎద్దేవా చేశారు. మామిడి రైతుల దగ్గరికి వెళ్లి.. మామిడి కాయలు తొక్కించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాతా సుఖీభవ– పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల విషయంలో రాజకీ యం చేయరాదని హితవు పలికారు. రాజ కీయం చేసేందుకు వైకాపా నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకున్నారని ఆరో పించారు. కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలుచేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తే.. ఉద్దేశపూర్వకంగానే అడ్డు తగు లుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవ సాయం అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టమని, రీ సర్వేలో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అనిత వెల్లడించారు. రైతన్నలు సాంకేతికతను వినియోగించుకోవా లని,ప్రకృతివ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు.


### నాట్లు వేసిన హోంమంత్రి

ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పొలంలో దిగి వరినాట్లు వేశారు. శనివారం ఆమె విజయ నగరం జిల్లాలో పర్యటించారు. గజపతినగరం మార్కెట్ యార్డులో నిర్వ హించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పంపిణీ కార్యక్రమా లకు అనిత హాజరయ్యారు. మార్గ మధ్యంలో పురిటిపెంట, మధుపాడ సరిహద్దుల్లోని పొలంలో దిగి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి కష్ట సుఖాలు తెలుసుకున్నారు. రైతు సంక్షేమా నికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.

# అన్నదాత ముఖంపై చిర్నవ్వు

- చంద్రబాబు సారథ్యంలోని కూటమి లక్ష్యమదే
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- రొంపిచర్లలో 'అన్నదాత సుఖీభవ'కు హాజరు

రొంపిచెర్ల (చైతన్య రథం): దేశానికి అన్నం పెడు తున్న అన్నదాతల ముఖాలపై చిర్నవ్వులు చూడాలనే సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని అమ లు చేస్తోందని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పా టైన ఏడాదిలోనే ఆర్థిక సమస్యలను అధిగమించి ప్రతి ష్టాత్మక రైతు శ్రేయస్సు పథకాన్ని అమలు చేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. శనివారం పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ మొదటి విడత ఆర్థిక సహాయం విడుదలకు జిల్లాఇన్చార్జి మంత్రి తోపాటు కలెక్టర్ సుమిత్‌కుమార్, వ్యవసాయాధికారి మురళీకృష్ణ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఏపీలో అధికశాతానికి జీవనోపా ధిగావున్న వ్యవసాయ రంగంలోని రైతును రాజును చేయాలన్న ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ముఖ్యమైన ఈ పథకం అమలు సంతోషాన్నిస్తుందన్నారు. గత ప్రభుత్వం 43 లక్షల మందికి అమ్మఒడి అందిస్తే.. కూటమి ప్రస్తుతం 67.27 లక్షల మందికి తల్లికి వందనం అందించిందని తెలిపారు. ఇప్పుడు ఖరీఫ్ సీజన్‌కు సాయంగా పీఎం కిసాన్‌నుంచి రూ.2వేలు, అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి.. మొత్తం రూ.7వేలు రైతు ఖాతాకు డీబీటీ పద్ధతిలో నేరుగా జమ చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పెన్షన్ మొదలు కొని అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇంటికి పెద్ద దిక్కుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. మహిళలకు దీపం–2 పథకం కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్టు తెలి పారు. డిమాండ్‌కు మించి మామిడి దిగుబడి రావ డంతో.. సీఎం చంద్రబాబు పరిస్థితిని అర్థం చేసుకుని కేజీకి ప్రభుత్వ సబ్సిడీ రూ.4కలిపి.. రూ.12 రూపా యల ధర కల్పించి ఆదుకున్నారన్నారు. ప్రజలకు మేలైన సంక్షేమపథకాలు అందించడం సీఎం చంద్ర బాబుకే సాధ్యమన్నారు. సీసీ రోడ్లు,బీటీ రోడ్ల నిర్మాణం, ఎన్ఆర్ఈజీఎస్ కింద ఉపాధి హామీపనులు. చెరువుల పూడికతీత.. కరకట్టల బలోపేతం ఇలా అభివృద్ధి కార్యక్రమాలనూ ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేస్తోందన్నారు. సీమ రైతులు, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని హంద్రీనీవా ద్వారా గోదావరి జలా లు అందించేం దుకు ముఖ్యమంత్రి అహర్నిశలూ కృషి చేస్తున్నారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇన్‌పుట్ సహా యంగా అన్నదాత సుఖీభవ మొదటి విడత రూ.7 వేలు డీబీటీ పద్ధతిలో నేరుగా రైతుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,05,753 మందికి రూ.138.16 కోట్లు జమ చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ రెండోవిడతను అక్టోబర్‌లో, మూడో విడతను జనవరిలో అమలు చేస్తామన్నారు. కార్య క్రమంలో పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ ప్రతినిధి వెంకటరమణ, పెద్దఎత్తున రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో రైతు హ్యాపీ

- విత్తనం నుంచి విక్రయం వరకు అన్నదాతకు కూటమి అండ
- వైసీపీ హయాంలో అన్నదాతలకు అప్పులు, ఆత్మహత్యలే
- ధరల స్థిరీకరణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశాం
- అన్నదాత సుఖీభవ చెక్కులు అందజేసిన మంత్రి డోలా





విశాఖపట్టణం(చైతన్యరథం): కూటమి పాలన లో రైతులంతా సంతోషంగా ఉన్నారని, స్వర్ణాంధ్ర సాధన దిశగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడిం చారు. రైతు సంక్షేమంలో భాగంగానే నేడు "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం తొలి విడత లబ్ది అందచేస్తున్నట్లు మంత్రి వెల్లడిం చారు. భీమిలి నియోజకవర్గం పాండ్రంగిలో "అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్" కార్యక్రమా న్ని మంత్రి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌ను అనుసంధానించి అర్హులైన రైతు లకు ఏటా 20వేల చొప్పున ఐదేళ్లలో లక్ష రూపా యలు అందచేస్తామన్నారు. దేశంలో రైతులకు, పింఛనుదారులకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించేది ఒక్క కూటమి ప్రభుత్వమేనన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు అన్నదాతకు కూటమి అండగా ఉందని, వైసీపీ హయాంలో అన్నదాతలకు అప్పులు, ఆత్మహత్యలే దక్కాయన్నారు. 'ధరల స్థిరీకరణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశాం. సబ్సిడీకి డ్రిప్, యంత్ర పరికరాలు అందచేస్తున్నాం. జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకంపైనా తన ఫోటో వేసుకున్నాడు. అవి రద్దు చేసి రైతులందరికీ కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నాం. జిల్లాలో 18,500 పట్టాదారు పాస్ పుస్తకాలను ఆగస్టు 15నాటికి పంపిణీకి చర్యలు తీసుకుంటా' మని మంత్రి స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పిస్తుందని, విశాఖలో పరిశ్రమల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా కోటి 10 లక్షల వ్యయంతో పాండ్రంగి నుండి ఎన్‌హెచ్ 5వరకు బీటీ రోడ్ పునర్నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో నిర్మించనున్న డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసారు. భీమిలి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో 10 కోట్ల 28 లక్షల 49 వేలు మేరకు చెక్కులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతులకు అందించారు. రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్లను 80 శాతం సబ్సిడీతో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 5గురు రైతులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యంతో ముఖ్యమంత్రి చిత్రపటానికి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు లతో కలసి మంత్రి అభిషేకం చేశారు.

## వైసీపీ బకాయిలు పెట్టింది

# కూటమి సంక్షేమాన్నిచ్చింది

### 'అన్నదాతా సుఖీభవ' అమలులో మంత్రి కొలుసు వ్యాఖ్య




రేపల్లె (చైతన్య రథం): సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాతా సుఖీభవ పథకాన్ని శనివారం తొలి విడత అమలు చేస్తున్నట్టు మంత్రి పార్థసారథి ప్రకటించారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20వేలు మూడు విడతల్లో అందించనున్నట్టు వెల్లడించారు. బాపట్ల జిల్లా రేపల్లె మార్కెట్ యార్డులో మరో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్‌లతో కలిసి ఆయన 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపల్లె నియోజకవర్గంలో 28 వేల మంది రైతులకు రూ.15 కోట్లు అందిస్తున్నామన్నారు. "గత ప్రభుత్వ హయాంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు రోడ్డెక్కారు. కూటమి ప్రభుత్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తోంది. గత వైకాపా ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,674 కోట్లు కూడా కూటమి చెల్లించింది. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం" అని పార్థసారథి వివరించారు.

**అప్పుల బాధ నుంచి ఉపశమనం పొందేందుకే: మంత్రి శుభాష్**

మరోవైపు రైతులు అప్పుల బాధ నుంచి ఉపశమనం పొందేందుకే అన్నదాతా సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చినట్టు మంత్రి శుభాష్ వివరించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మార్కెట్ యార్డు లో నిర్వహించిన అన్నదాతా సుఖీభవ మొదటి విడత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైతే రాజు అనే నినాదాన్ని కూటమి ప్రభుత్వం ఈ పథకం ద్వారా బలపరుస్తుందని స్పష్టం చేశారు.

# బయటపడిన డెన్‌ల వీడియో

### ఏపీ మద్యం కేసులో పురోగతి



విజయవాడ (చైతన్య రథం): ఏపీలో తీవ్ర చర్చనీయాంశమవుతున్న మద్యం ముడు పుల కేసులో సిట్ కీలకపురోగతి సాధిం చింది. ఇది వరకే హైదరాబాద్‌లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న సిట్ అధికా రులు.. ఈకేసుకు సంబంధించి కీలక సమా చారాన్ని రాబట్టారు. ఎన్నికలకు ముందు నగదు పంపిణీ చేసేందుకు వీలుగా డెన్ (రహస్యప్రదేశం)లలో డబ్బులు దాచి ఉంచిన వీడియో సిట్‌కు లభ్యమైంది. పంపిణీకి సిద్ధం చేసిన నోట్ల కట్టలతో చెవిరెడ్డి అనుచరుడు వెంకటేశ్‌నాయుడు ఉన్న దృశ్యాలు అందులో కనిపిస్తున్నాయి. అట్టపెట్టెల్లోపేర్చేందుకు వీలుగా నోట్ల కట్టలను సిద్ధంగా ఉంచినట్లుంది. ఈ కేసు దర్యాప్తులో వెంకటేశ్‌నాయుడి వీడియో ఆధారాలు కీలకంగా మారాయి.

## రైతుల సంక్షేమానికే

# తొలి ప్రాధాన్యం




- అన్నదాతల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మదనపల్లిలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' సాయం పంపిణీ సభలో 'వీరంకి

మదనపల్లి (చైతన్యరథం): ఆరుగాలం చమటోడ్చి పంటలు పండించి దేశానికే వెన్నెముఖగా నిలుస్తున్న రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అధ్యక్షతన జరిగిన 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' సాయం పంపిణీ సభలో గురుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. అన్నదాతల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. గత వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారని, ఎన్నికల ముందు రాక్షస పాలన చూశామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఇబ్బందిపడుతూ పెన్షన్లు పెంచారని అయితే కూటమి పాలనలో ఒక్కసారే పెన్షన్లు పెంచామని వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు రూ.20వేల ఆర్థిక మద్దతు అందించబడుతుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 14,000లు అందిస్తోందన్నారు. ఈ మొత్తం మూడు దశల్లో మంజూరవుతుందని, మొదటి విడతగా రూ. 5,000లు, రూ. 2,000లు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ ఈ పథకాన్ని వర్తింపచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం, మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు సురేష్ రాజు అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు విద్యాసాగర్ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రాటకొండ మధుబాబు రైతు నాయకులు నాగయ్య, జేవి రమణ, ఫణికర్, నవీన్ కుమార్, నందకుమార్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగ్గా ఏపీ ఆర్థిక వ్యవస్థ

- సీఎం చంద్రబాబు పాలనా సమర్థతకు మచ్చుతునక
- జిఎస్టీ ఆదాయంలో 14 శాతం వృద్ధి
- స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో 46శాతం వృద్ధి
- తప్పుదారి పట్టించడానికే వైసీపీ దుష్ప్రచారం
- ఆర్థిక గణాంకాలే అసత్యాలకు సరైన సమాధానం
- ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం వెల్లడి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందని ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఆర్థికంగా రాష్ట్రం మళ్లీ అభివృద్ధి మార్గంలోకి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంకల్పబలంతో, విపత్కర పరిస్థితులనుంచి బయటపడుతున్నాం. దీనికి నిదర్శనం తాజాగా విడుదలైన జీఎస్టీ గణాంకాలు" అని పేర్కొన్నారు.

జీఎస్టీ ఆదాయాల్లో 14 శాతం వృద్ధి..

"ఆగస్టు 1న కేంద్రం విడుదల చేసిన జీఎస్టీ గణాంకాల ప్రకారం, 2025 జులైలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ.3803 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది ఇదే నెలలో నమోదైన రూ.3346 కోట్లతో పోలిస్తే 14 శాతం అధికం. గత నెల (2025 జూన్)తో పోలిస్తే కూడా రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 6 శాతం పెరిగింది. ఈ పెరుగుదల సరళంగా కనబడుతున్నా, దీని వెనుక ప్రజల విశ్వాసం, ప్రభుత్వ విధానాల ప్రభావం దాగి ఉంది. ఇది మామూలు సంఖ్యల వృద్ధి కాదు. ఇది పాలన మీద ప్రజలకు తిరిగి వచ్చిన నమ్మకాన్ని సూచిస్తుంది. బహుళ పారదర్శక విధానాల అమలు, అవినీతిముక్త పాలన -ఇవన్నీ కలిసి ఈ ఆదాయ వృద్ధికి కారణం" అని విజయ్ కుమార్ వివరించారు.

**వైసీపీ తప్పుదారి పట్టించే ప్రచారం..**

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇటీవల జూన్ నెలకు సంబంధించిన కాగ్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని చేసిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ ఖండించింది. "సాక్షిలో పేజీ నిండా వార్తలు పెట్టి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని తప్పుడు ప్రచారం చేశారు. కానీ, జీఎస్టీ గణాంకాలు వాస్తవమేమిటో అందరికీ స్పష్టంగా చూపిస్తున్నాయి" అని అన్నారు. జగన్ టీం గణాంకాల్ని అకృత్యంగా వక్రీకరించేందుకు ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్టీలను విడదీసి చూపుతూ ప్రజల్ని తప్పుదారిపట్టించే ప్రయత్నం చేసిందని నీలాయపాలెం మండిపడ్డారు. "2024–25 మొదటి త్రైమాసికంతో పోలిస్తే, 2025–26 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ ఆదాయం రూ.8286 కోట్లనుంచి రూ.7914 కోట్లకు తగ్గిందని చెప్పడం పూర్తిగా తప్పుడు భాష్యం. ఏడాదిపాటు మొత్తం గణాంకాలపై సమగ్ర దృష్టిలేకుండా, తాత్కాలిక తగ్గుదలల్ని చూపించి అపోహ కలిగించడమే వారి లక్ష్యం" అని విమర్శించారు.

**స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో 46శాతం వృద్ధి**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మరో కీలక సూచికగా నిలిచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో 2024 తొలి త్రైమాసికంలో రూ. 1819 కోట్లు ఉండగా, 2025లో అదే మూడు నెలల్లో రూ. 2661 కోట్లకు పెరిగింది. ఇది ఏకంగా 46 శాతం వృద్ధి. "ఇది ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెరుగుతోందని, ఆర్థిక ఆత్మవిశ్వాసం మళ్లీ నెలకొంటోందని చూపిస్తోంది" అని అన్నారు. "ఒకవేళ జగన్ చెప్పినట్టు ఎన్నికల సంవత్సరం అయినందున 2024లో ఆదాయం తక్కువని ఒప్పుకుంటే, అదే జీఎస్టీకి ఎందుకు వర్తించకూడదు? ప్రజలపై ఖర్చు పెరిగితే అది మళ్లీ ప్రభుత్వ ఆదాయంగా మారుతుంది కదా? అది మౌలిక ఆర్థిక సిద్ధాంతం" అని వివరించారు.

అప్పుల విషయంలోనూ జాగ్రత్తగా..

తాజా గణాంకాల ప్రకారం, 2025 ఏప్రిల్–జులైలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు



రూ.42,693 కోట్లు మాత్రమే. అదే కాలంలో 2024లో వైసీపీ ప్రభుత్వం రూ.43,052 కోట్లు అప్పులు చేసింది. అంటే, ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోలిస్తే రూ.400 కోట్లు తక్కువ అప్పులు చేసిందని, అంతేకాకుండా గత ప్రభుత్వ పాలనలో ఏర్పడ్డ రూ.25,000 కోట్ల బకాయిలను సర్దుబాటు చేస్తోందని తెలిపారు.

**మద్యం ఆదాయం.. వైసీపీ పాలనలో వెలగబెట్టిన స్కాంల స్పష్టత**

2025లో స్టేట్ ఎక్సైజ్ ఆదాయం రూ.4055 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది ఇదే సమయంలో రూ.3672 కోట్లు. "మేము మద్యం ధరలు తగ్గించాం. అయినా ఆదాయం పెరిగింది. మీరు మాత్రం ధరలు పెంచారు. అయినా ఆదాయం తక్కువే వచ్చింది. దీంతో మీ హయాంలో మద్యం ఆదాయం ప్రభుత్వ ఖజానాకే రాకుండా బయటకు వెళ్లిందన్న అనుమానానికి బలం లభిస్తుంది. ఇదే అసలు లిక్కర్ స్కాం!" అని మండిపడ్డారు.

**పెట్టుబడుల్లో మూడు రెట్లు అధిక వ్యయం.. అభివృద్ధికి బలమైన సంకేతం**

2025 త్రైమాసికంలో రూ.6053 కోట్లు కాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఖర్చు చేసింది కూటమి ప్రభుత్వం. ఇది గత ఏడాది రూ.1647 కోట్లతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ. "మేము అప్పులు చేసి బటన్లు నొక్కలేదు. రోడ్లు, ప్రాజెక్టులు, సాగునీటి పనులు మొదలైన అభివృద్ధి కార్యక్రమాల్లో పెట్టుబడి పెట్టాం" అని స్పష్టం చేశారు.

**రెవెన్యూ ఖర్చు తగ్గింపుతో నిర్వాహక సామర్థ్యం**

2025లో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ రూ.27,184 కోట్లకు పరిమితమవగా, ఇది 2024లో రూ.29,269 కోట్లు ఉంది. అంటే ప్రభుత్వ నిర్వహణలో వ్యవస్థీకృత నిబంధనల అమలు, వ్యయ నియంత్రణ స్పష్టంగా కనిపిస్తుందని నీలాయపాలెం వివరించారు.

**వడ్డీ భారం.. జగన్ హయాంలో చేసిన అప్పుల ఫలితం**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నెలకు సగటున రూ.2900 కోట్లు వడ్డీ కింద చెల్లిస్తోంది. మొత్తం వడ్డీ భారం మూడు నెలల్లో రూ.8717 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది రూ.7596 కోట్లతో పోలిస్తే రూ.1200 కోట్లు అధికం. "ఇది జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన తీరునకు నిదర్శన"మని దుయ్యబట్టారు.

**ప్రజలకు సత్యం చెప్పాలనే ఈ ప్రయత్నం**

"ఆర్థిక గణాంకాలు క్లిష్టంగా ఉండవచ్చు. కానీ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సహించం. గణాంకాలే వాస్తవాలను చెబుతున్నాయి. చంద్రబాబు మార్గదర్శకతలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి పథంలోకి వస్తోంది. ఖచ్చితంగా ఆర్థిక పరిస్థితి కుదుటపడుతుంది. వైసీపీ పెట్టిన రూ.26 వేల కోట్ల బకాయిలు తీర్చాం. రూ.3400కోట్ల ఫీజు బకాయిలు కొద్దికొద్దిగా తీరుస్తున్నాం. ధాన్యం బకాయిలు తీర్చాం. పెన్షన్ రూ.1000లు పెంచాం. అది కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి జూన్ నెలలో అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచి అమలు చేసి జూన్ వరకు కలిపి పింఛన్ అందజేశాం. తల్లికి వందనం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. 55 లక్షలమంది రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేసి తొలి విడత రాష్ట్రవాటాగా రూ.5 వేలు అందజేశాం. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు అమలులోకి తీసుకువస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. పెట్టుబడులు తీసుకువస్తున్నాం. ఇంకా రాబోయే సంవత్సరాల్లో ఇంతకింతకు ముందుకు తీసుకువెళ్తాం. మేము ఈ మార్గాన్ని కొనసాగిస్తాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం" అని నీలాయపాలెం స్పష్టం చేశారు.

# ఓర్వలేకే.. వైసీపీ కువిమర్శలు

## సూపర్ సిక్స్ అమలును సహించలేకపోతున్నారు - లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఆగ్రహం

మంగళగిరి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సూపర్ సిక్స్ పథకాల అమలు చూసి వైసీపీ నేతలు ఓర్వలేక ఆత్మహుతి చేసుకునే స్థాయికి దిగజారుతున్నారని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఎద్దేవా చేశారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని, ఈ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అయితే, వైసీపీ నాయకులు మాత్రం అసూయతో మీడియా ముందుకొచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. 'జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదు, రాష్ట్ర ఆర్థిక స్థితి ఎలా ఉన్నప్పటికీ చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతుల కోసం అన్నదాత



సుఖీభవ పథకాన్ని దర్శిలో చంద్రబాబు ప్రారంభించారని మాణిక్యరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు 16,347 మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా సృష్టించలేదని విమర్శించారు. మూడు వేల పెన్షన్ ఇస్తానని జగన్ మోసం చేశాడని, కానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా పెంచిన పెన్షన్‌ను మూడు నెలలకు కలిపి అందించిందని గుర్తు చేశారు. జగన్ పాలన విధ్వంసంతో మొదలైందని, కానీ కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను పునఃప్రారంభించి పేదవారికి అన్నం అందించడంతో పాలన ప్రారంభించిందని గుర్తు చేశారు. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం పథకంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, చంద్రబాబు ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఈ పథకం అందించారని పేర్కొన్నారు. కూటమి పాలన చూసి వైసీపీ నాయకులు సమాధానం చెప్పలేక తప్పుడు ఆరోపణలకు దిగజారారని మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు చంద్రబాబు, లోకేష్ నిరంతరం కృషి చేస్తుంటే.. ఒక్క పరిశ్రమనూ తీసుకురాలేని వైసీపీ నాయకులు అబద్ధాల ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు లోకేష్ 163 ప్రాజెక్టులను తీసుకొచ్చి, సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించారని, 20 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. సింగపూర్ పర్యటనను వ్యక్తిగత ప్రయోజనాలకు వెళ్లినట్లు వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ఐదేళ్లలో ఒక్క పరిశ్రమనూ తీసుకురాలేని వారు ఇలాంటి కువిమర్శలు చేయడం అవివేకమని పిల్లి మాణిక్యరావు దుయ్యబట్టారు. అమరావతిని భ్రమరావతిగా మార్చి అక్కడి సామగ్రిని అమ్ముకున్న చరిత్ర వైసీపీదని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతుంటే, వైసీపీ ఓర్చుకోలేకపోతోందని, అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం వైసీపీ సాధించలేనిది సాధిస్తోందని మాణిక్యరావు స్పష్టం చేశారు.

# రైతన్నకు 'అన్నదాత సుఖీభవ' కొండంత అండ!


అనంతపురంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుమాటి


రైతులకు చెక్కు అందజేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్


కందుకూరులో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి


హిందూపురంలో అన్నదాత సుఖీభవ చెక్కను విడుదల చేస్తున్న ఎంపీ బికే పార్థసారథి


కదిరిలో రైతులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రసాద్


మడకశిరిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న తిప్పేస్వామి


కోవూరులో రైతులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి


జగ్గయ్యపేటలో చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నెట్టెం


అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు


తునిలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం


సత్తెనపల్లిలో రైతులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


క్రోసూరులో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాష్యం


దుర్గి మండలం ముటుకూరులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం


అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు అనగాని, పార్థసారథి


గూడూరులో పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్


సర్వేపల్లిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి


అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య


రంపచోడవరంలో డ్రోన్ పరికరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిరీష దేవి

# అన్నదాత సుఖీభవతో రైతులు ఆనందం

• సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం



టెక్కలి (చైతన్యరథం): నియోజకవర్గంలో టెక్కలి మండలం నరసింగపల్లి పంచాయతీలో కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్థిక భరోసా అందించినందుకు గాను టెక్కలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్రా వ్యవసాయ శాఖమంత్రి చిత్రపటలకు పాలాభిషేకం చేసి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల రైతు కమిటి అధ్యక్షులు పోలాకి షణ్ముఖ్ రావు, మట్ట పురుషోత్తం, మెండ దమయంతి, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్ చంద్ర, గుజ్జురు సత్యనారాయణ, గండేటి భీమారావు, దారపు లక్ష్మి నారాయణ, పొట్నూరు సూర్యనారాయణ, దారపు రాము, వజ్జిల గోవింద్, పొట్నూరు శంకర్, సింగుపురం గజపతి, తాడేల చంద్రశేఖర్, నర్తు కృష్ణారావు, మద్దిలి కృష్ణారావు, బొల్ల సింహాచలం, పొట్నూరు జగన్నాయుకులు, పెద్దింటి లచ్చయ్య, కొల్లి లక్ష్మీనారాయణ, నందిగాం భాస్కర్ రావు, తలగాన దాలయ్య, మరియు నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శనివారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ-పీయం కిసాన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు 2025-26 సంవత్సరానికి మొదట విడతగా రైతులకు వారి ఖాతాలో రూ.7,000 జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 39,084 మంది రైతు సోదరులకు రూ.27 కోట్ల 36 లక్షల చెక్కును జగదీశ్వరి శనివారం పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా అందించే పలు పథకాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు గెలవాలి... వ్యవసాయం నిలవాలి

•పార్వతిపురంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతిపురం (చైతన్యరథం): రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలనేది తెలుగుదేశం ప్రభుత్వం నినాదం, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. సీతానగరం మండలం గుచ్చిమి గ్రామంలో అన్నదాత సుఖీభవ రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద పార్వతీపురం నియోజకవర్గంలో రైతులకు 18 కోట్ల ఆరు లక్షల మొత్తం విడుదల కావడంతో రైతులు సంబరాలు చేసుకున్నారు. రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు ఏడాదికి 20,000 అన్నదాత సుఖీభవ సాయం, ఇప్పుడు 7000 అక్టోబర్లో మరో 7000 జనవరిలో 6000 చొప్పున కేంద్ర ప్రభుత్వంతో కలిపి అందిస్తున్నామని కౌలు రైతులకు కూడా రెండు విడతల్లో 20000 మొత్తం జమ చేస్తారని వెల్లడించారు. రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు తెలుసునని, అందుకే పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్నారని తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతులు ఖాతాలలో డబ్బులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెరువులు గడ్డలు, వాగులను బాగు చేయడంతో పాటు సాగునీటి పథకాలను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని చెరువులను గాలికి వదిలేసిందని విమర్శించారు.

# కాకినాడ ఆర్ఎంసి వాకర్స్‌కు శుభవార్త

**●ఎంపి సానా సతీష్ బాబు జోక్యంతో వివాదం పరిష్కారం**



కాకినాడ (చైతన్యరథం): నగరంలోని దాదాపు 11నెలల క్రితం ఆర్ఎంసి గ్రౌండ్ లో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్ కు అనుమతులను నిరాకరిస్తూ ఆర్ఎంసి యాజమాన్యం కఠినమైన నిర్ణయంతో తీసుకుంది. దీంతో వందలాది మంది వాకర్స్ వాకింగ్ చేసుకునేందుకు సరైన గ్రౌండ్ లేకపోవడంతో పలుమార్లు ఆర్ఎంసి అధికారులు చుట్టూ, జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆర్ఎంసి వాకర్స్ అందరూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని కలిసి తమ గోడును వివిపించారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌తో పాటు ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌తో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు జరిపారు. దీంతో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్‌కు అనుమతి ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్ఎంసి ప్రిన్సిపాల్ అంగీకరించడం జరిగిందని, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలియజేశారు. దీంతో గత 11నెలలుగా మూతపడిన ఆర్ఎంసి మైదానం గేట్లు వాకర్స్ కోసం తెరవనున్నట్లు రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు తెలియజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఆర్ఎంసి మైదానంలో వాకర్స్‌కు వాకింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు వాకర్స్ కు ప్రత్యేకమైన ఐడిని కూడా జారీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. అంతేకాకుండా గ్రౌండ్ ను మరింత శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత అందరిదీ దీనికోసం మీ నుంచి మంచి సూచనలు ఆశిస్తున్నానని ఎంపీ పేర్కొన్నారు. రంగరాయ గ్రౌండ్ కేవలం ఓ మైదానమైతే కాదు, వేల మందికి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రదేశం. ఇక్కడ వేసే ప్రతి అడుగు నిపుణులైన వైద్యుల మధ్య నడిచే ఒక భరోస లాంటిదని, వాకింగ్ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని మనసుకి ప్రశాంతత, శరీరానికి శక్తి మరియు ఆక్సిజన్ లాంటిదని ఒక క్రీడాకారుడిగా ఈ అవసరాన్ని తాను గుర్తించగలనని తన సూచన పట్ల సానుకూలంగా తక్షణం స్పందించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కి, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్‌కి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

**● ప్రత్తిపాడులో కూటమి నాయకుల చిత్రపటాలకు ధాన్యంతో అభిషేకం**



ప్రత్తిపాడు (చైతన్యరథం): వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన "అన్నదాత సుఖీభవ" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం గురించి రైతులకు వివరించిన ఎమ్మెల్యే... కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి ఏటా రైతులకు ఆరు వేల రూపాయలు అందిస్తుందని, ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు కలుపుకొని ప్రతి రైతుకు రూ.20వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. తొలి విడతలో కేంద్ర ప్రభుత్వం అందించే రెండు వేల రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5వేలు కలుపుకొని మొత్తం ఏడు వేల రూపాయలు రైతుల ఖాతాలో శనివారం జమ చేసిందని అన్నారు. అన్నదాత సుఖీభవ చెక్కు నమూనాను రైతులకు అందించిన అనంతరం రైతులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, ఎన్డీయే కూటమి శ్రేణులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): రైతులకు చేయూతనిచ్చేందుకు తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.86 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శనివారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులను యార్లగడ్డ విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకాన్ని శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం కింద రైతులకు రూ. 3,174.43 కోట్ల నిధులు శుక్రవారం రాష్ట్రంలోని రైతులు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. తొలి రెండు విడతల్లో రూ. 2వేలు చొప్పున, మూడవ విడతలో రూ. 6 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పాలకొల్లు మంత్రి నిమ్మల భారీ ట్రాక్టర్ ర్యాలీ



పాలకొల్లు (చైతన్యరథం): ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలో 'అన్నదాతా సుఖీభవ' పథకం అమలు చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ.. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రైతులతో కలిసి వందలాది ట్రాక్టర్లపై మంత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన స్వయంగా ట్రాక్టర్ నడిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజుతో కలిసి స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం పాలకొల్లు నియోజకవర్గంలోని రైతులకు రూ.9.85 కోట్ల విలువైన అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు అందజేశారు. అర్హులైన ప్రతిరైతుకు పథకం వర్తింపజేస్తామన్నారు.

# రైతుపక్షం కూటమి ప్రభుత్వం... అన్నదాత సుఖీభవ ఆరంభం

**● మండపేటలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జోగేశ్వరరావు**



మండపేట (చైతన్యరథం): రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతుల కోసం ఇచ్చిన హామీ "అన్నదాత సుఖీభవ" పథకాన్ని శనివారం మండపేట శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఘనంగా, పండగ వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు దీని ద్వారా లబ్ది పొందనున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. ప్రతీ రైతు కుటుంబానికి రూ.20 వేలు లబ్ది చేకూరే పరిస్థితి వుందన్నారు. మండపేట నియోజకవర్గంలో మొత్తం 18,229 మంది రైతులకు అన్నదాత సుఖీభవ రూ 9.11 కోట్లు, ప్రధాన మంత్రి కిసాన్ ద్వారా రూ.3.38 కోట్లు మొత్తం రూ 12.49 కోట్లు లబ్ధిచేకురుతుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం వారి పక్షాన నిలిచిందని పేర్కొన్నారు.

జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు అందరూ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తే గత వైసీపీ హయాంలో రైతులను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గత ప్రభుత్వ హయాంలో బకాయి పడ్డ సొమ్ములు తక్షణమే చెల్లించారని గుర్తు చేశారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**●కడియంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ కడియం మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడుతో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. లబ్దిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వ్యవసాయ సాగులో వినూత్న పరికరాల పనితీరు వాటి ఉపయోగాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలానే స్థానిక రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన గోరంట్ల వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రైతే రాజుగా మారాలని ఎన్ని కష్టాలు ఉన్నా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. ఈ క్రమంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ది పొందనున్నారని.మొదటి విడతలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయని ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారని ఎమ్మెల్యే గోరంట్ల వివరించారు. గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసిందని. కూటమి ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చి. లబ్దిదారులు ఎక్కడుంటే అక్కడే పింఛన్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు ఖర్చు చేస్తుంటే ఏపీ రూ.32వేల కోట్లు వెచ్చిస్తోందని. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధిపొందుతారని గోరంట్ల తెలిపారు. అనంతరం స్థానిక రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి ధాన్యాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు కొత్తవి మంజూరుచేసి అందిస్తామన్నారు. స్థానిక 40వ వార్డు, మూలగొయ్యి అవసరాలకు తగిన విధంగా చేపట్టిన నూతన డ్రైనేజీ, రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అలాగే ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అధికారులకు సూచించారు. ఈసందర్భంగా స్థానికులు తమకు పెన్షన్ రావడం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పందిస్తూ అర్హులందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. గత వైసిపి మాదిరిగా ఏడాదికి రూ. 250 చొప్పున కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్ అందిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

చైతన్యరథం



# సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి



విజయవాడ (చైతన్యరథం): పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలని, విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్‌ను వినియోగించుకొని విద్యుత్‌పై పెట్టే ఖర్చును తగ్గించుకోవాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. అందరి ఇంటింటిపై సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిలో సోలార్ విద్యుత్... నినాదంతో ప్రతి ఒక్కరు ఇంటిపై సోలార్ ప్యానల్ అమర్చుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం విజయవాడ సింగ్‌నగర్‌లోని షాదీఖానా నందు ప్రధానమంత్రి సూర్య ఘర్‌యోజన పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్తును ఉత్పందించాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని తీసుకొని వచ్చారు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ప్రజలకు వివరించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... కోటి మందికి మాత్రమే రాయితీ ఉంది, 30 ఏళ్లపాటు ఉచిత విద్యుత్ పొందవచ్చు అని, దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది అని, ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు



కంచికచర్ల (చైతన్యరథం): మహిళల సాధికారతకు ఉచిత కుట్టుమిషన్ శిక్షనా తరగతులు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ తరగతులను వినియోగించుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. బీసీ, కాపు కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను అధికారులతో కలిసి శనివారం సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించబడిందన్నారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ... "మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా సమాజంలో వారి స్థానం మరింత గౌరవప్రదంగా మారుతుంది. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ద్వారా, బీసీ, కాపు మరియు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నైపుణ్యం అందించి, వారు స్వయం ఉపాధి పొందేలా చేయడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కింద, 90 రోజుల పాటు నిపుణుల మార్గదర్శకత్వంలో కుట్టు నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించబడిందని, ఇందులో బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మంది, ఈడబ్ల్యూఎస్ విభాగం నుండి 45,772 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 11,016 మంది లబ్ధిదారులు ఎంపిక చేయబడ్డారని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 255 కోట్లు కేటాయించింది, ఇది టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళల సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధతను సూచిస్తుంది.

# రైతులను నిండా ముంచి జగన్... ఆదుకుంటున్న చంద్రబాబు

- **బాపట్లలో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**



బాపట్ల (చైతన్యరథం): రైతులను వైసీపీ ప్రభుత్వం నిండా ముంచిందని, రైతులను అన్ని విధాలుగా దోచుకున్న జగన్... నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ రెండోస్థానంలో నిలవడం బాధాకరమన్నారు. నాడు రైతులను జగన్ ముంచేస్తే... నేడు చంద్రబాబు ఆదుకుంటున్నారని అన్నారు. జగన్ హయాంలో రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా కల్పించలేదన్నారు. ధాన్యం కొనుగోలు డబ్బులు జమ చేయకుండా వైసీపీ ప్రభుత్వం రైతులను ఏడిపించిందన్నారు. శనివారం బాపట్లలోని స్థానిక మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాన్ని నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ... సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20 వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2 వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు జత చేసి మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతులకు లబ్ధి చేకూరనుందని, ఇప్పటికే ఈ పథకం కోసం రూ.2,342 కోట్ల రూపాయాలను ఇప్పటికే విడుదల చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా సందేహం ఉంటే 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చని వర్మ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు 90 శాతం అమలు చేయడం జరిగిందని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేస్తామన్నారు.

# తిరువూరులో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

తిరువూరు (చైతన్యరథం): కూటమి పాలన రాకతో అన్నదాతల్లో కొత్త ఆశలు చిగురించాయని, పండి పంటలను సైతం గిట్టబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయడంతో పాటుగా... అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందజేయడం శుభపరిణామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శనివారం గంపలగూడెం మండలంలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం, ధాన్యాభిషేకం నిర్వహించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్-6 పథకాలలో భాగంగా "అన్నదాత సుఖీభవ" ఎంత ప్రభావవంతంగా అమలవుతుందని ఎమ్మెల్యే కొలికపూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ రేగళ్ల లక్ష్మి అనిత వీరారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు దుబ్బాక వెంకటేశ్వర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్రప్రగతికి అడ్డుపడుతూ... తప్పుడు మెయిల్స్ పెట్టేవారు ప్రజలకు అవసరమా?

- **రైతుల్ని ఏడిపించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా దక్కలేదు : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని 21,614 మంది రైతులకు అన్నదాతాసుఖీభవ కింద రూ.15.13కోట్లు అందించామని, కౌలురైతులు సహా ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. జగన్ రైతుభరోసా పేరుతో రైతుల్ని దగా చేశాడని, అరకొరగా కేవలం రూ.7,500లు మాత్రమే ఇచ్చాడని, మరోఏడాది రూ.6,500లతోనే సరిపెట్టాడన్నారు. కూటమిప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.14వేలు ఇస్తుందని, కేంద్రసాయం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు మూడువిడతల్లో అందిస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండల కేంద్రంలో నేడు ప్రభుత్వం సగర్వంగా ప్రారంభించిన అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చెక్కులు అందించిన ప్రత్తిపాటి అనంతరం వారితో కలిసి కాడెడ్లు, అరకలతో చేపట్టిన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**పెట్టుబడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించాలి**

చంద్రబాబు రేయింబవళ్లు రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, పెట్టుబడులు, కంపెనీలు రాకూడదనే దురుద్దేశంతో తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్... వైసీపీ నేతలు తలకిందులుగా తపస్సు చేసినా.. తానునుకున్నది పూర్తిచేసేవరకు చంద్రబాబు విశ్రమించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. సూపర్-6 ఆఖరి పథకం అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచి పోవడం ఖాయమన్నారు.

**వైసీపీ నాయకులు ఎవరూ ప్రజలకు అండగా నిలవలేదు**

కౌలురైతులకు ప్రభుత్వం త్వరలోనే గుర్తింపు కార్డులు అందించి, వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందించేలా చేస్తుందన్నారు. ముక్కూ ముఖం తెలియనివారిని తీసుకొచ్చి, వైసీపీ నియోజకవర్గంలో పోటీచేయిస్తోందని, వారంతా అడ్రస్ లేకుండా పోయారుతప్ప, ఎప్పుడూ ప్రజలకు అండగా నిలవలేదన్నారు. చేసిన అభివృద్ధి చెప్పకుంటూ, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని మాత్రమే టీడీపీ ఆదరించి ప్రోత్సహిస్తోందన్నారు.

**జగన్ తప్పుడు విధానాల వల్లే రైతులకు భూసమస్యలు**

జగన్ తప్పుడు నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్లే రైతాంగం ఇప్పటికీ భూసర్వే సమస్యలతో అధికారుల చుట్టూ తిరుగుతోందన్నారు. రైతుల ఉసురు తగిలే జగన్ 11 స్థానాలకు పరిమితమయ్యాడన్న ప్రత్తిపాటి. వ్యవసాయం గురించి అవగాహన లేనివారు రైతులకు మేలుచేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు తీసుకునే ప్రతి ఒక్కరూ ఓటేస్తే, కూటమిపార్టీలు భారీ విజయం సాధిస్తాయన్నారు. చంద్రబాబు వంటి సమర్థుడు ఉంటేనే రాష్ట్రానికి, తమకు మేలుజరుగుతుందని వైసీపీ సానుభూతిపరులు కూడా ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

# కూటమి పాలనలో ప్రజలకు రెట్టింపు సంక్షేమం

- **విజయవాడ తూర్పులో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటన**



విజయవాడ (చైతన్యరథం): కూటమి పాలనలో ప్రజలకు రెట్టింపు సంక్షేమం అందుతుందని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వ్యాఖ్యానించారు. శనివారం 17వ డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటాతో కలిపి ఏడాదికి రూ.13,500లు మాత్రమే రైతులకు ఇచ్చే వారని, ప్రస్తుతం తమ ప్రభుత్వం 'అన్నధాత సుఖీభవ' పేరుతో ఏడాదికి రూ.20 వేలు రైతులకు అందజేస్తుందన్నారు. జగన్ హయాంలో ఫించను సొమ్మును రూ.2 వేల నుంచి రూ.3 వేలు చేయడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.3 వేలు ఉన్న ఫించను ఒక్క సారిగా రూ.1000లు పెంచి రూ.4 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అమ్మఒడి పేరుతో కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే జగన్ నగదు జమచేశారని, కూటమి ప్రభుత్వంలో కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేశామని గుర్తుచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. ఈ నెల 15వ తేది నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి ఆనం సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి

# కూటమి ప్రభుత్వంలో బహుళ ప్రయోజనాలు

## అన్నదాత సుఖీభవతో సర్వేపల్లిలో 28 వేల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి, (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ తొలివిడత కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 28 వేల మంది రైతు కుటుంబాలు మూడు విడతల్లో రూ.56 కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. మొదటి విడతలో రూ.18. 76 కోట్లు జమయిందన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో 1.95 లక్షల మంది రైతులు రూ.131 కోట్లు లబ్ధి పొందారన్నారు. మూడు విడతలు కలిపి జిల్లాలోని రైతుల అకౌంట్లలో రూ.380 కోట్లకు పైగా జమ కానుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46.50 లక్షల మంది రైతులకు మూడు విడతల్లో రూ. 8500 కోట్లకు పైగా లబ్ధి చేకూరనుండగా ఈ విడతలో రూ.2325 కోట్లు జమయిందన్నారు. గతంలోనూ కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తుండగా వైసీపీ సర్కారు కేవలం రూ.7500 కలిపి రూ.13,500 మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.6 వేలకు రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రెట్టింపు లబ్ధి చేకూరుతుండగా, తల్లికి వందనం పథకాన్ని ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ వర్తింపజేస్తున్నామన్నారు. పింఛన్‌ని కూడా ఒకేసారి రూ.4 వేలకు పెంచామన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. గత ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పీఎం కిసాన్ తప్ప మిగిలిన పథకాలన్నింటిని పక్కన పెట్టి వ్యవసాయ శాఖను మూతేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 297 మంది రైతులకు రూ.2.42 కోట్ల విలువైన స్ప్రేయర్లు, రొటావేటర్లు, గ్రాస్ కట్టర్లు తదితర పరికరాలు అందించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో దేశమంతా అమలయ్యే పథకాలను కూడా ఏపీలో ఆనవాళ్లు లేకుండా చేశారన్నారు. గతంలో రైతు రథం పథకం ద్వారా రూ.1.50 లక్షల సబ్సిడీతో చిన్న ట్రాక్టర్, రూ.2 లక్షల సబ్సిడీతో పెద్ద ట్రాక్టర్‌లను అందించామన్నారు.

రైతురథం పథకం ద్వారా రాష్ట్రంలో 23500 మంది రైతులు లబ్ధి పొందారన్నారు.వైసీపీ హయాంలో రైతు రథం పథకాన్ని కూడా ఎత్తేశారు. ధాన్యం సేకరణకు సంబంధించిన నగదును రైతుల అకౌంట్లలలో 24 గంటల్లోనే జమ చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డి అధికారంలో నుంచి దిగిపోతూ రూ.1.30 లక్షల కోట్ల బాకీలు పెట్టేసిపోయారన్నారు. ఆ అప్పులను కూటమి ప్రభుత్వం తీరుస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుందన్నారు. సోమశిల జలాశయానికి రోజుకి ఒక టీఎంసీ కృష్ణా జలాలు వస్తుండటం శుభపరిణామమన్నారు. ఈ ఏడాది కూడా సోమశిలతో పాటు కండలేరు జలాశయాలను పూర్తి సామర్థ్యంతో నింపి రెండు పంటలకు నీళ్లు అందించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.




అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుమల



అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

# కూటమిది చేతల ప్రభుత్వం.. వైసీపీది మోసకారి పాలన

## గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్




గూడూరు, (చైతన్యరథం): పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో అర్హులైన రైతులకు మంజూరు అయిన 14 కోట్ల 91 లక్షల రూపాయల చెక్కును గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు చేస్తోందన్నారు. తల్లికి వందనం చెప్పిన మాట ప్రకారం ఎంత మంది చదువుతుంటే అంత మందికి 15 వేలు అందించామన్నారు. ఈ రోజు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పి మొదటి విడత లో భాగంగా 7000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ కింద గూడూరు మండలం లో 5188 మందిట& 3 కోట్ల 40 లక్షలు, చిల్లకూరు మండలంలో 4591 మందికి 3 కోట్ల 12 లక్షలు, కోట మండలం లో 3745 మందికి2 కోట్ల 51 లక్షలు, వాకాడు మండలంలో 3795 మందికి 2 కోట్ల 51 లక్షలు, చిట్టమూరు మండలం లో 4898 మందికి 3 కోట్ల 37 లక్షలు, మొత్తం నియోజకవర్గంలో 22217 మందికి 14 కోట్ల 91 లక్షలు అందిస్తున్నామని వెల్లడించారు.



అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

## అన్నదాతకు కూటమి ప్రభుత్వ అండ

### ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి

కోవూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రధానమంత్రినరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని అధికారికంగా ప్రారంభించడం అన్నదాతలకు శుభసూచకమన్నారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేంద్ర, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్సన్‌బాబు

## పూతల పట్టులో అన్నదాత సుఖీభవ ప్రారంభం

పూతలపట్టు, (చైతన్యరథం): యాదమరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఐరలీ మోహన్ పాల్గొన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో ఐరాల మండలంలో రూ. 4.36 కోట్లు, యాదమరి మండలంలో రూ.4.01 కోట్లు, బంగారుపాలెం మండలంకు రూ. 6.13 కోట్లు, పూతలపట్టు మండలంకె రూ.4.14 కోట్లు, తవనంపల్లి మండలం రూ.4.38 కోట్ల నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, యాదమరి మండల అధ్యక్షుడు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, సింగల్ విండో ఛైర్మన్ చిత్ర నాయుడు, సింగల్ విండో డైరెక్టర్స్ మహబూబ్ బాష, ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్స్ మోహన్, హరి ప్రసాద్(సతీష్), నాయకులు అమరనాథ్ నాయుడు, హేమయ్య, విజయేంద్ర యాదవ్, జి.యస్.కుమార్, ధరణీ, గోపి గౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.







అన్నదాత సుఖీభవలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

# రైతు కళ్లలో ఆనందమే సీఎం చంద్రబాబు సంకల్పం

## అన్నదాత సుఖీభవ ప్రారంభం, ఎమ్మెల్యే సిందూర పుట్టిన రోజున టీడీపీ శ్రేణుల్లో ఉరకలేసిన ఉత్సాహం

పుట్టపర్తి, (చైతన్యరథం): రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ కుటుంబమంతా ముక్తకంఠంతో నినదించింది. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలుచోట్ల పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలిసారి పుట్టపర్తి నియోజకవర్గ మహిళా ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేశారు. అంతేకాకుండా వృద్ధాశ్రమము ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పేదలకు బ్రెడ్లు, స్వీట్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ , ఓడి చెరువు



,అమడ గూరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం వేడుక రోజునే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించడం శుభ పరిణామమని నియోజకవర్గ టీడీపీ నాయకులు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ మాజీ జెడ్పీటిసి చెన్నకేశవులు, కొత్తచెరువు మండలానికి చెందిన సాలక్క గారి శ్రీనివాసులు , టిడిపి కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, ంామకృష్ణ , ప్రాథమిక సహకార సొసైటీ బండ్లపల్లి అధ్యక్షులు శంకరప్ప, పుట్టపర్తి సింగల్ విండో అధ్యక్షులు విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి, ముమ్మినేని వెంకట రాముడు, అమడ గూరు మండల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, ఓడి చెరువు మండలంలో మండల కన్వీనర్ శెట్టి వారి జయ చంద్ర ,మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, బొల్లం శివారెడ్డి ,నిజాం పీట్ల సుధాకర్, ఓబుల్ రెడ్డి,నల్ల మాడ మండలంలో కన్వీనర్ మైలే శివశంకర్, సహకార సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, కేశవరెడ్డి, సలాం ఖాన్, మంజునాథ్ రెడ్డి, బుట్టి నాగభూషణం రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న , బుక్కపట్నం మండలం నుంచి మండల కన్వీనర్ మల్ రెడ్డి గంగాధర్, సింగల్ విండో అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు చెన్నకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ,బాలు హర్షం వ్యక్తం చేశారు.

# రైతాంగానికి సీఎం చంద్రబాబు కొండంత అండ

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ అందించి వ్యవసాయానికి మరింత ఊతమిచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందిందన్నారు. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించగా, నాగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రం నుంచి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మొత్తం 371మంది రైతులకు గాను.. రూ.25.97లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. వ్యవసాయశాఖ అధికారులు, టిడిపి నాయకుల చేతుల మీదుగా రైతులకు ఈ చెక్కును అందజేశారు. ఇందులో పిఎం కిసాన్ కింద రూ.7.42లక్షలు, అన్నదాద సుఖీభవ కింద రూ.18.55లక్షలు విడుదలైంది. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్రం రూ.6 వేల సాయం, అన్నదాత సుఖీభవ కింద మరో రూ.14 వేలు కలిపి ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో మొదటి విడుతగా 7వేల రూపాయల సాయం అందిందన్నారు.



# రైతు కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతు పడే కష్టం విలువ బాగా తెలుసునని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం పోట్లమర్రి గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ, హార్టీకల్చర్, రెవెన్యూ శాఖల అధికారులు, రైతులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈపథకం అమలు చేస్తున్నందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వడ్లతో అభిషేకం చేశారు. ఆ తర్వాత పాలాభిషేకం కూడా చేశారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ – మొదటి విడుత కింద 37,903మంది రైతులకు 26 కోట్ల 53 లక్షలు సాయం అందింది. ఈ మెగా చెక్కును శ్రీరామ్, అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలో వ్యవసాయం అయినా ఒక ఎత్తు.. తీవ్ర కరవు బారిన పడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంకో ఎత్తు అన్నారు. ఇక్కడ పంటల సాగు అంటే ఒక సాహసంగా ఉంటుందన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక చాలా సార్లు రైతులు నష్టపోయారన్నారు. ఇలా రైతులు నష్టపోయినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వంటి వాటి రూపంలో ఆదుకున్నారన్నారు. గత ఐదేళ్లలో రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం కింద 10వేల కోట్లు ఖర్చు చేశారని.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకానికి తొలి విడుతలోనే రూ.2,342.92 కోట్లు రైతులకు ఇస్తున్నారన్నారు. పీఎం కిసాన్ కింద రెండు వేలు.. అన్నదాత సుఖీభవ కింద 5వేలు చొప్పున మొత్తం 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. ఈ డబ్బు ఎంతో కొంత రైతుకు ఉపయోగపడుతుందన్నారు. మిగిలిన రెండు విడుతల్లో కూడా రైతులకు సాయం అందుతుందన్నారు. ఇప్పటికే సబ్సిడీ డ్రిప్పు, స్ప్రింక్లర్లు, గోకులం షెడ్లు, డ్రోన్లు వంటివి అందజేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీరామ్ అన్నారు.



# సీఎం చంద్రబాబుతోనే రాయలసీమకు ప్రాధాన్యం



పెనుకొండ, (చైతన్యరథం): రాయలసీమ సాగునీటి రంగానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ, రైతులకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. పెనుకొండలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధుల మొదటి విడత పంపిణీ ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులను కూటమి ప్రభుత్వం జమ చేసిందన్నారు.



అన్నదాత సుఖీభవలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్




అన్నదాత సుఖీభవలో పాల్గొన్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి




అన్నదాత సుఖీభవలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథి




కొత్తపట్నం లో జరిగిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమము లో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ రావుతో డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్ర గౌడ్



గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యుడు గుమ్మనూరు జయరాం టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు గుంతకల్లు పట్టణం మార్కెట్‌లో అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు.



పనిమనిషిపై అత్యాచారం కేసు

## మాజీ ఎంపీ రేవణ్ణకు జీవితఖైదు

ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. – బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే.అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హెళె నరసీపుర ఠాణాలో ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాం హౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరాయింది.

మాజీ ఉప ముఖ్యమంత్రి

## ఓటు గల్లంతు?

### ఆధారాలు చూపి ఖండించిన సీఈసీ

బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. తాజాగా మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



"నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో తనిఖీ చేశానన్నారు. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదు" అని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించారని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు.

తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంలో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.83 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# ట్రంప్ కోతలకు భారత్ వాతలు

## దేశ ప్రయోజనాల ఆధారంగానే ఆయిల్ కొనుగోళ్లు





రష్యా నుంచి చమురు దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓర్వలేనితనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన స్పష్టమైన వైఖరిని వెల్లడించినప్పటికీ.. రష్యా చమురును భారత్ కొనుగోలు చేయదని ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. వీటికి కూడా కౌంటర్ ఇచ్చింది. "ఇకపై రష్యా ఆయిలు భారత ప్రభుత్వం కొనుగోలు చేయదన్న విషయం నా వరకు వచ్చింది. అది నిజమా...? కాదా..? అనేది నాకు తెలియదు. అది మంచి నిర్ణయమే, అయితే ఏం జరుగుతుందో చూద్దాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై ప్రభుత్వ వర్గాల నుంచి దీటైన స్పందన వచ్చింది. "భారత చమురు సంస్థలు రష్యా సరఫరాదారుల నుంచి కొనుగోళ్లు కొనసాగిస్తున్నాయి. ధర, రవాణా, ఇతర ఆర్థిక అంశాల ఆధారాలు ఇక్కడ కీలకంగా ఉంటాయి. భారత్ 85 శాతం ఇంధనం దిగుమతి చేసుకుంటోంది.

సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో మూడో అతిపెద్ద వినియోదారుగా ఉన్న భారత్.. అంతర్జాతీయ నిబంధనలకు పూర్తిగా కట్టుబడి అందుబాటు ధరల్లో లభ్యమయ్యే తమురు కొనుగోలును కొనసాగిస్తుంది. దేశ ఇందన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి. అదే సమయంలో కొనుగోళ్ళు అంతర్జాతీయ ఇంధన స్థిరత్వానికి, సమతుల్యతకు కూడా సానుకూలంగా దోహదం చేస్తున్నాయి అని స్పష్టం చేశాయి.

రష్యా నుంచి భారత్ చమురు కొనడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్ రెండు దేశాలవి పతనమైన ఆర్థిక వ్యవస్థలని విమర్శించారు. మరోవైపు భారత్ చమురు కొనడం వల్లే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని కొనసాగించ గలుగుతోందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. ఆంక్షల వల్ల అక్కడ చమురు చౌకగా లభిస్తోందని, దురదృష్టవశాత్తూ అదే యుద్ధంలో రష్యా మనుగడకు ఉపయోగ పడుతోందని అన్నారు. దీనిపై ఇప్పటికే భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందిస్తూ.. రష్యా నుంచి చమురు కొనుగోలుకు కట్టుబడి ఉన్నామన్నారు. దేశ ఇందన ప్రయోజనా లను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకువెళ్తామన్నారు.

# భలే మంచి చౌకభేరం

విదేశీ ట్రిప్ ప్లాన్ చేసుకునే వారికి అట్లీస్ సంస్థ బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి రూపాయికే వీసా ఇస్తామని వెల్లడించింది. భారత ప్రయాణికులకు ఆగస్టు 4, 5 తేదీల్లో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫామ్ అట్లీస్ సంస్థ 2021లో ప్రారంభమయింది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్‌కోలో అట్లీస్ సీఈవో మోహక్ నహతా దీనిని స్థాపించారు.ఈ సంస్థ ఇప్పుడు వన్ వే అవుట్ పేరిట యూఏఈ, యూకే, వియత్నాం, ఇండోనేసియా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, హాంకాంగ్, జార్జియా, ఒమన్, మొరాకో, ఖతర్, కెన్యా, తైవాన్ వంటిదేశాలకు వెళ్లానుకునేవారికి రూపాయి ఆఫర్ను అందుబాటులో ఉంచింది. "మీరు అట్లీస్ ద్వారా వీసాబుక్ చేసుకుంటే. గ్రీస్, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ వంటి ఎంపిక చేసిన షెంజెన్ దేశాల విషయంలో సేవా రుసుము అపాయింట్ మెంట్ ఫీజు రెండూ ఉండవు.




ఫ్రాన్స్‌కు వెళ్లాలనుకుంటే అపాయింట్‌మెంట్ ఫీజు రూ.2047 ఉండొచ్చు. సర్వీస్ ఫీజ్ రూ.2,850గా ఉంటుంది. ఈ ఆఫర్ కింద ఆ మొత్తం ఏమీ లేకుండా కేవలం రూపాయి చెల్లిస్తే సరిపోతుంది" అని మోహక్ మీడియాకు వెల్లడించారు. అమెరికాకు మామూలుగా సర్వీస్ ఫీజు రూ.19,940 వరకు ఉంటుందని,ఈ ఆఫర్ అందుబాటులో ఉన్న సమయంలో రూపాయి మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. యూకేకు ఇదే వర్తిస్తుందని చెప్పారు.

### ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..?

ఈ వీసా అప్లికేషన్ ప్రాసెస్‌లో మార్పులు ఏమీ ఉండవు.. అఫీస్ వెబ్సైట్లో దరఖాస్తు చేయగానే.. ఈ ఆఫర్ దానంతటదే వర్తిస్తుంది. అయితే ప్రాసెసింగ్ కేంద్రం. వద్ద మాత్రం కాన్సులేట్, బయోమెట్రిక్ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్యాంపెయిన్లో అవి భాగం కావు. ఇక చెల్లుబాటయ్యే భారత పాస్‌పోర్టు ఉండి...ఒక వీసా వరకు దీనిని ఉపయోగించుకోవచ్చు. ఆగస్టు 4ఉదయం ఆరు గంటల నుంచి ఆగస్టు 5 రాత్రి 12 గంటలలోపు ఈ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. కుటుంబ సభ్యులు కూడా తోడయితే వారికి సాధారణ ఛార్జీలే ఉంటాయి. మీరు వెళ్తున్న దేశాన్ని బట్టి ఆయా ఎంబసీలు విధించిన నిబంధనలను గమనించు కోవాలి. లేకపోతే వీసా రిజెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. ప్రయాణికులు ఊహించనిరీతిలో తొలిసారి ఈ ధరల్లో వీసాను పొందొచ్చు. అంతర్జాతీయ ప్రయాణాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని నిరూపించేందుకే ఈ ప్రయత్నం" అని నహతా వెల్లడించారు. ఈ అట్లీస్ సంస్థ గతంలో కూడా వార్త ల్లో నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే వినియోగదారులకు ఉచితంగా వీసా అందిస్తామని ప్రకటించింది.

# ఆర్థిక ప్రయోజనాలపై అప్రమత్తం


**- స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి నడుం బిగించాలి**
**- భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు**

భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రదాని నరేంద్ర మోదీ పరోక్షంగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.

ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆనిశ్చితి నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాల పైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నాయి. భారత్ కూడా అతిత్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా మారనుంది. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి నడుంబిగించాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు వేయాలి" అని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్–రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత..రష్యా నుంచి కొనుగోలు చేస్తే ఆదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'సిందూర్'ను తమాషా అనడం సిగ్గుచేటు..

ఇక, ఇదే సమావేశంలో కాంగ్రెస్,ఇతర ప్రతిపక్ష పార్టీలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. "కళ్ల ముందు అన్యాయం, ఉన్మాదం జరుగుతుంటే ఆ మహాదేవుడు తన రుద్రరూపాన్ని చూపిస్తాడు.. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత రుద్ర రూపాన్ని ప్రపంచం చూసింది. మనతో పెట్టుకుంటే పాతాళలోకంలో ఉన్నా వదిలిపెట్టబోమని రుజువు చేశాం. కానీ, సిందూర్ విజయం కొందరికి మింగుడుపడటం లేదు. పాక్ ఉగ్ర స్థావరాలు ధ్వంసమైతే కాంగ్రెస్, దాని మిత్ర పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. అందుకే మన భద్రతా దళాలను అవమానిస్తున్నాయి. అసలు ఆపరేషన్ పేరు కూడా వారికి



సమస్యగా మారింది. 'సిందూర్‌ను తమాషా అని ఎవరైనా అనగలరా! అలా అనడం నిజంగా సిగ్గుచేటు" ప్రధాని దుయ్యబట్టారు.

ఈసందర్భంగా ఇటీవల జమ్మూకశ్మీర్లో పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టిన 'ఆపరేషన్ మహాదేవ్ గురించి కూడా మోదీ ప్రస్తావించారు. "ఆ మహాదేవుడి ఆశీస్సులతోనే సహల్గాంకు ప్రతీకారం తీర్చుకోగలిగాం. అయితే, కొందరు ఆ ఆపరేషన్ జరిగిన సమయాన్ని కూడా అనుమానిస్తున్నారు. దానికి నేనేం చేయగలను ఉగ్రవాదులు దొరికినప్పుడు చంపకుండా వారాలు చూసుకోవాలా? లేదంటే వారు పారిపోయేందుకు అవకాశం ఇవ్వాలా!" అని మోదీ దుయ్యబట్టారు.

# లీవిట్.. వైట్‌హౌస్ మెషీన్‌గన్

## ప్రెస్ సెక్రటరీపై ట్రంప్ ప్రశంసలు



వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు కురిపించారు. న్యూస్మాక్స్‌లో రాబ్ ఫిన్నెర్టీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికాకు అధ్యక్షుడిగా సేవలందించిన అందరు అధ్యక్షుల్లో తనకు మాత్రమే అద్భుతమైన, ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఉందన్నారు. కరోలిన్ లీవిట్ మెషీన గన్‌లా పనిచేస్తూ.. తన విధులను సమర్థమంతంగా నిర్వర్తిస్తోందన్నారు. అందం, హుందాతనంతో ప్రజల్లో ఓ స్టార్‌గా మారిపోయిందని పేర్కొన్నారు. కరోలిన్ మాట్లాడేటప్పుడు ఆమె పెదాల కదలిక చాలా అందంగా ఉంటుందని పొగిడారు.

అదే ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామాపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. 2016 ఎన్నికల్లో తాను విజయం సాధించిన తర్వాత తన పాలనను నియంత్రించేందుకు ఒబామా సన్నిహిత వర్గాలు అసత్య ప్రచారం చేశాయని మండిపడ్డారు. ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందంటూ తప్పుడు వాదన తెచ్చారని ఆరోపించారు. దీనికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.

మరోవైపు కరోలిన్ లీవిట్ కూడా అమెరికా అధ్యక్షుడిపై ప్రశంసలు గుప్పించారు. ట్రంప్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన నేతగా కొనియాడారు. ఆయన భారత్– పాక్ మధ్య జరిగిన ఘర్షణతో సహా ప్రపంచవ్యాప్తంగా థాయ్‌ల్యాండ్ –కంబోడియా, ఇజ్రాయెల్–ఇరాన్, ఈజిప్ట్–ఇథియోపియా, రువాండా– కాంగో డెమోక్రాటిక్ రిపబ్లిక్‌వంటి అనేక యుద్ధాలను ముగించారన్నారు. రష్యా– ఉక్రెయిన్, ఇజ్రాయెల్ –హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందుకుగాను ఆయనకు నోబెల్ శాంతి పురస్కారాన్ని అందించాలని కోరారు.

గత కొంతకాలంగా ట్రంప్ నోబెల్ శాంతి బహుమతిపై ఆశతో ఉన్నారు. నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును ఇజ్రాయెల్, పాకిస్థాన్ ప్రతిపాదించాయి. తాను ఎన్ని యుద్ధాలు ఆపినా తనకు నోబెల్ శాంతి బహుమతి రాదేమోనని ఆయన పలుమార్లు నైరాశ్యం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో కరోలిన్ లీవిట్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



దుస్తులు విప్పేసి..

# నేలపై పడుకుని...

- ద.కొరియా మాజీ అధ్యక్షుడి వింత నిరసన
- విచారించకుండానే వెనుతిరిగిన అధికారులు

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ వింత ప్రవర్తనతో దర్యాప్తు అధికారులు విస్తుబోయారు. యోల్‌పై నమోదైన కేసులను విచారించేందుకు వచ్చిన అధికారులకు సహకరించకుండా.. దుస్తులు విప్పేసి అర్థనగ్నంగా నేలపై పడుకోవడంతో అధికార్లు వెనుదిరగాల్సి వచ్చింది. అనూహ్యంగా ఎమర్జెన్సీ ప్రకటించి యోల్ జైలుపాలైన విషయం తెలిసిందే. ఆయనపై పలు కేసులు నమోదైనా..దర్యాప్తు అధికారులకు ఏమాత్రం సహకరించడం లేదు. ఎమర్జెన్సీ వివాదంతో ఈ ఏడాది ఏప్రిల్ యూన్ సుక్ యోల్ అభిశంసనకు గురై పదవినుంచి దిగిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. దీంతో గతనెల ఆయనను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన సియోల్‌లోని ఓ జైలులో ఉన్నారు. అవినీతి కేసుల్లో ఆయనను విచారించాలని కొత్త అధ్యక్షుడు లీజే మ్యూంగ్ ఆదేశాలిచ్చారు.

ఈక్రమంలోనే ప్రత్యేక అధికారుల బృందం కోర్టునుంచి డిటెన్షన్ వారెంట్ తీసుకొని జైలుకు చేరింది. విచారణకు స్వచ్ఛందంగా రాకపోతే బలవంతంగానైనా ఆయనను డిటెన్షన్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు న్యాయస్థానం నుంచి అధికారులు అనుమతి తీసుకున్నారు. అయినప్పటికీ విచారణకు హాజరయ్యేందుకు ఆయన నిరాకరించారు. అధికారులు రాగానే మాజీ అధ్యక్షుడు జైలు యూనిఫామ్ తొలగించి అర్థనగ్నంగా నేలపై పడుకొని నిరసన తెలిపారు. దీంతో చేసేదేం లేక, అధికారులు వెనుదిరిగారు.


ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. గతేడాది డిసెంబరులో అప్పటి అధ్యక్షుడు యూన్ 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో తన ప్రకటనను విరమించుకున్నారు. మార్షల్ లా ఉత్తర్వులు జారీచేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్ (జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి.తీర్మానానికి అనుకూలంగా 204మంది ఓటేయగా.. 85మంది మాత్రమే వ్యతిరేకిం చారు. దీంతో ఆయన అభిశంసనకు గురై అధ్యక్ష అధికారాలను కోల్పోయారు.

# భారత్ అప్రమత్తం!

- బంగ్లా-పాక్‌ల మధ్య వైమానికదళ ఒప్పందం
- మిలటరీ సంబంధాలపై రహస్య చర్చలు?

పాకిస్థాన్, బంగ్లాదేశ్ వైమానిక దళాధికారులు ఏప్రిల్ 15నుంచి 19వరకు రహస్య చర్చలు చేపట్టినట్టు నిఘా వర్గాలకు సమాచారం అందడంతో భారత్ అప్రమత్తమైంది. ఇస్లామాబాద్, ఢాకాల మధ్య సైనిక భాగస్వామ్యం వేగంగా అభివృద్ధి చెందుతున్నట్టు భారత్ భావిస్తోంది. షేక్ హసీనా తన పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు దూరం జరుగుతూ పాక్ అనుకూల వైఖరి ప్రదర్శించడం తెలిసిందే. ఆ దేశంతో వాణిజ్య, స్నేహ సంబంధాలను ఏర్పరుచుకుంటోంది. మరోవైపు బంగ్లాదేశ్, పాకిస్థాన్ సైన్యాల మధ్య సంబంధాలు బలపడటాన్ని ఢిల్లీ గమనిస్తూనే ఉంది. దీనిపైనే భారత నిఘా వర్గాలకు కీలక సమాచారం అందింది. బంగ్లా–పాక్ రహస్య సమావేశంలో ఇరుదేశాల వైమానికదళ చీఫ్‌లు డ్రోన్ యుద్ధం, వ్యూహాత్మక కమ్యూనికేషన్లు, అంతరిక్ష కార్యకలాపాలు, సైబర్ సెక్యూరిటీ సిస్టమ్, ప్రపంచ రాజకీయ పరిస్థితులు మొదలైన విషయాలపై చర్చించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా డ్రోన్ స్వార్మింగ్, అటానమస్ ఎయిర్ కంబాట్ సిస్టంలకు కీలకమైన మాడ్యులర్, అన్వాన్డ్ మిషన్ ట్రైనర్స్ సిమ్యులేటర్ల ఉమ్మడి అభివృద్ధిపై వీరు ప్రధానంగా దృష్టిపెట్టినట్లు సమాచారం. కాగా చైనా సహాయంతో తన డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను పాకిస్థాన్ మెరుగుపరుచుకుంటున్న విషయం తెలిసిందే. ఈ కార్యాచరణ పరిజ్ఞానాన్ని దాయాది దేశం ఢాకాకు కూడా బదిలీ చేస్తున్నట్టు భారత నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

బంగ్లాదేశ్ ఎలైట్ 1 పారా కమాండో బెటాలియన్‌కు ప్రత్యేక ఆయుధాలను బదిలీ చేయడం, బంగ్లా దళాలకు పాక్ సైనిక శిక్షణ ఇవ్వడానికి చర్యలు, పాక్‌నుంచి అబ్దాలీ స్వల్పశ్రేణి క్షిపణులను, తుర్కియేనుంచి బంగ్లాదేశ్ యుద్ధ ట్యాంకులనూ కొనుగోలు చేయడంవంటి విషయాలపై ఇరుదేశాలు ఒప్పందాలు చేసుకున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగానూ ఇస్లామాబాద్–బంగ్లా మధ్య పలు చర్చలు జరిగినట్టు నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఇందులోభాగంగా బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్‌ను పదవి నుంచి తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్టు పలు కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి. సరిహద్దు ప్రాంతాల్లో రక్షణను మరింత పెంచడం, ఆయుధ సంపత్తిని పెంపొందించడానికి భారత రక్షణ, సైనిక వర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి.






# భారత ఆర్థిక వ్యవస్థ.. భేష్!

- ఇదీ ఏఐ ప్లాట్‌ఫాంల సమాధానాలు
- ట్రంప్ సిగ్గుపడేలా వాస్తవ సత్యాలు

భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫాంలను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. భారత్ డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫాంలను ప్రశ్నించగా.. ట్రంప్ వ్యాఖ్యలకు విరద్ధమైన సమాధానాలిచ్చాయి 'భారత ఆర్థిక వ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్టాత్మకమైనది' అని చాట్ జీపీటీ పేర్కొంది. 'లేదు. భారత్ డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి' అని గ్రోక్ సమాధానమిస్తే.. 'భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' అని జెమిని, మెటా ఏఐ, కోపైలట్ ప్లాట్‌ఫాంలు సమాధానమిచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే భారత ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలతో అక్కసు వెళ్లగక్కారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

జలాంతర్గాములు

# మాకూ ఉన్నాయ్


అమెరికాకు రష్యా స్ట్రాంగ్ కౌంటర్



రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదేవ్ హెచ్చరికలకు ప్రతిస్పందనగా.. ఆ దేశానికి చేరువలో సముద్ర జలాల్లో రెండు అణు జలాంతర్గాములను అమెరికా మోహరించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా రష్యా పార్లమెంటు సభ్యుడు విక్టర్ వోడోలాట్స్కీ స్పందిస్తూ.. తమవద్ద కూడా తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. అమెరికాను ఎదుర్కొనేందుకు తమవద్దా తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని, ఇంకా చెప్పాలంటే మహాసముద్రాల్లో యూఎస్ జలాంతర్గాముల సంఖ్యకంటే తమవి చాలా ఎక్కువని వ్యాఖ్యానించారు. వారు మోహరించినవి తమ జలాంతర్గాముల నియంత్రణలో ఉన్నాయన్నారు.కనుక.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలకు ప్రతిస్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఇక, దీనిపై గ్లోబల్ అఫైర్స్ మ్యాగజైన్ రష్యా ఎడిటర్ ఇన్‌చీఫ్ ఫ్యోదర్ లుక్యానోవ్‌తో మాట్లాడుతూ.. ట్రంప్ హెచ్చరికలను ప్రస్తుతానికి తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదన్నారు.అంతకుముందు మాస్కో,వాషింగ్టన్ల మధ్య ప్రత్యక్ష సైనిక ఘర్షణలు జరగకూడదని యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వాదనతో తాను ఏకీభవిస్తానని రష్యా విదేశాంగ మంత్రి సెర్గా లావ్రోవ్ పేర్కొన్నారు.

రష్యాకు చేరువలోని సముద్ర జలాల్లో రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని ఆదేశించినట్టు ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా తెలపడం తెలిసిందే. దిమిత్రీ రెచ్చగొట్టే వ్యాఖ్యల వెనక ఏదైనా ఉద్దేశాలుంటే వాటికి సన్నద్ధమయ్యేందుకు ఇలా చేశామనీ చెప్పుకున్నారు. అయితే, ప్రస్తుత పరిణామాల్లో అలాంటివి జరగవని ఆశిస్తున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు.

బ్లో అప్



ఆషికా రంగనాథ్



## పెద్దిలో ఫోక్ రీమిక్స్..

రామ్ చరణ్ హీరోగా, జాన్వీకపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పీరియాడిక్ డ్రామా "పెద్ది". ఫస్ట్ గ్లింప్స్‌తోనే మంచి అంచనాలందుకున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఈ సినిమా ఉత్తరాంధ్ర నేపథ్యం కథ అన్న సంగతి అందరికీ తెలిసిందే. దీనికి అనుగుణంగానే బుచ్చిబాబు సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నాడట. గతంలో రంగస్థలం సినిమాకి జిగేలు రాణి ఎలాంటి హైలైట్ అయ్యిందో ఇప్పుడు ఇదే రీతిలో శ్రీకాకుళానికి చెందిన ఓ ఫేమస్ ఫోక్ సాంగ్‌ని మేకర్స్ రీమిక్స్ చేస్తున్నట్టుగా రిపోర్ట్స్ అందాయి. ఈ రిపోర్ట్ ప్రకారం శ్రీకాకుళం జానపద గేయం మా ఊరి ప్రెసిడెంటు అనే సాంగ్‌ని మేకర్స్ రీమిక్స్ చేయగా.. సాంగ్‌ని ప్రముఖ జానపద గేయకులు రచయిత పెంచల్ దాస్ (రెడ్డమ్మ తల్లి) ఫేమ్ ఆలపించినట్టుగా తెలుస్తుంది. మరి ఈ ఫోక్ సాంగ్‌కి రెహమాన్ టచ్ ఇస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. మొత్తానికి రంగస్థలానికి మించిన స్పెషల్ సాంగ్ ఇప్పుడు రాబోతుందని చెప్పాలి.

## మూడు దశాబ్దాల మహా'రాణి'

ఇంట్లో ఇప్పటికే చాలామంది సినీరంగంలో ఉండటంతో.. దానికి భిన్నంగా ఉండాలనుకుంది.తల్లి బలవంతంతో పరిశ్రమలోకి అడుగు పెట్టినప్పటికీ..ఎత్తు తక్కువగా ఉందంటూ కెరీర్ తొలినాళ్లలోనే ఎన్నో సవాళ్లను ఎదుర్కొని అవకాశాలను కోల్పోయింది. కట్ చేస్తే.. హిందీ అగ్రహీరోలు ముగ్గురు ఖాన్ల సరసన నటించి.. చిత్రపరిశ్రమకు ఎన్నో హిట్ సినిమాలను అందించింది.ఆమే.. బాలీవుడ్ సీనియర్ కథానాయిక రాణీ ముఖర్జీ. మూడు దశాబ్దాలుగా నటిగా రాణిస్తోన్న ఆమె శుక్రవారం ప్రకటించిన 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ నటిగా నిలిచింది. ఆషిమా చిబ్బర్ దర్శకత్వం వహించిన 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రానికి గానూ రాణిని ఈపురస్కారం వరించింది.ఇందులో తన పిల్లల కోసం ఓ దేశంపైనే పోరాటం చేసే తల్లి పాత్రలో ఒదిగిపోయింది రాణి.





## సాంగ్ అదిరిందయ్యా పవన్

పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన భారీ చిత్రం "ఓజి". సినిమాపై అంచనాలు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ రేంజ్ హైప్ దీనిపై ఉంది. మరి సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ 'ఫైర్ స్టాం ఈజ్' లిరికల్ వీడియోని మేకర్స్ తాజాగా విడుదల చేశారు. చెప్పిన సమయానికి ముందే సాంగ్‌ని వదిలారంటే.. పాటపై మేకర్స్ ఎంత నమ్మకంతో ఉన్నారో అర్థమవుతంది. సాంగ్ నెక్స్ట్ లెవెల్లో ఉంది.

సుజీత్ టేకింగ్, పవన్ స్క్రీన్ ప్రెజెన్స్ సాంగ్‌లో అదిరిపోయాయి. థమన్ సైతం అదే రీతిలో క్రేజీ డ్యూటీ చేసాడని చెప్పాలి. టాలీవుడ్ జాన్ విక్ స్టైల్‌లో తన మార్క్ బీట్స్‌తో థమన్ దుమ్ము లేపాడు. ఇక వీటితో పాటుగా మధ్యలో జాపనీస్ ర్యాప్ ఇంకో హైలైట్. అంతే కాకుండా సినిమానుంచి వచ్చిన హంగ్రీ చీతాకి ఓ స్పెషల్ వెర్షన్‌ని కూడా ప్లాన్ చేయడం మరింత కేక్రీగా ఉందని చెప్పాల్సిందే. మొత్తానికి ఓజితో పవన్ కళ్యాణ్ అన్ని లెక్కలూ తేలుస్తాడన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

## సైయారా..
## దారి రహదారి..

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగుపెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి.

'సైయారా' రెండోవారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' 'దంగల్', 'జవాన్' చిత్రాలు 'సైయారా'కంటే ముందున్నాయి.

మొదటివారంతో పోల్చుకుంటే.. రెండోవారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్ దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.



## హిట్టును వివరించిన నాగవంశీ

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్డమ్' ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈసినిమా నిర్మాత నాగవంశీ, హీరో విజయ్ దేవరకొండ తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'కింగ్డమ్' గురించి మాట్లాడారు. రూ.5 కోట్ల సినిమా అయినా రూ.500 కోట్లదైనా రిలీజ్‌కు ముందు తాను ఎప్పుడూ టెన్షన్ పడ తానని నాగవంశీ అన్నారు. "హిట్ పాట ఉన్న సినిమాలకు కూడా ఇటీ వల ఓపెనింగ్స్ రాలేదు.ఏ సినిమా హిట్ అవుతుంది. ఏది కాదు అనేది ఎవరూ నిర్ణయించలేరు. ప్రేక్షకులు ఏ చిత్రాన్ని చూడాలనుకుంటున్నారు అనే విషయం అడ్వాన్స్ బుకింగ్స్ చూసే వరకూ తెలియదు.ఒక సినిమా హిట్టా.. కాదా అనే దానికి రెండే కొల మానాలు. జీఎస్టీతో బయ్యర్లు బయట పడితే హిట్. జీఎస్టీ బయ్యర్‌కు మిగిలితే సూపర్ హిట్ సినిమా. కమిషన్ వస్తే బ్లాక్‌బస్టర్. 'కింగ్డమ్' ఇప్పటివరకూ చాలా ప్రాంతాల్లో సూపర్‌హిట్ లెక్కల్లో ఉంది. మలయాళంలో మేం ఊహించిన దాని కంటే ఎక్కువ వసూళ్లువచ్చాయి. మరోవారంలో దీని వసూళ్లపై మరింతక్లారిటీ వస్తుంది. ఒక్కోసారి సినిమా విడుద లైన తర్వాత రెండో వారం లోనూ భారీ ఆదరణ దక్కుతుంది" అని నాగవంశీ వివరించారు.



"విజయ్ దేవరకొండకు రష్మిక వీరాభిమాని. ఎలా అయినా 'కింగ్డమ్'ను చూడాలని హైదరాబాద్‌లోని ఓ థియేటర్‌కు వెళ్లారు.సెలబ్రిటీ కావడంతో ఇబ్బందులు వస్తాయని ఆవిడను అనుమతించలేదు.దీంతో ఎవరూ గుర్తుపట్టకుండా ఓసాధారణ మహిళలా మారువేషం లో భ్రమరాంబ థియేటర్‌లో సినిమా చూసేసి వచ్చారు" అని నాగవంశీ తెలిపారు.

## రికార్డుల మహావతార్..

ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది 'మహావతార్ నరసింహ'. మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ వసూళ్లను సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా మరో మైలురాయిని చేరుకుంది. దేశంలోని యానిమేటెడ్ సినిమాల్లో చరిత్ర సృష్టించింది. హొంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమా 8 రోజుల్లోనే రూ.60.5 కోట్లు వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. 8 రోజుల్లోనే ఈ ఘనతను సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మరోవైపు అమెరికాలోనూ ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిందని అక్కడి నిర్మాణసంస్థ వెల్లడించింది. ఇది డివైన్ బ్లాక్‌బస్టర్ అని పేర్కొంది. 'మహావతార్ నరసింహ' దర్శకుడు అశ్విన్‌కుమార్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ఒకవేళ భవిష్యత్తులో ఈ ఫ్రాంఛైజీలో లైవ్ యాక్షన్ సినిమాను తెరకెక్కిస్తే రాముడిగా ఎవరిని ఎంపిక చేసుకుంటారని అడిగిన ప్రశ్నకు ఆయన రామ్‌చరణ్‌ను ఎంపిక చేసుకుంటానని చెప్పారు. దీంతో ఈ కామెంట్‌ను చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు.

